# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




మీ శక్తిని వ్యర్థమైన మాటల్లో వృధా చేయక, మౌనంగా ధ్యానం చేయండి. మనశ్శక్తిని సమీకరించి ఆధ్యాత్మిక శక్తి జనక యంత్రంగా అవతరించండి.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 12 శనివారం 18 ఫిబ్రవరి 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# జార్జ్ సోరస్ కు స్మృతి కౌంటర్

**న్యూఢిల్లీ :**



కేంద్రమంత్రి స్మృతి ఇరానీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ చరిష్మాను దెబ్బ తీసేందుకు విదేశీ కుట్ర జరుగుతోందని ఆరోపించారు. అమెరికన్ బిలయనీర్ జార్జ్ సోరోస్ ఇక్కడి పార్టీలకు ఫండింగ్ ఇచ్చి మరీ ప్రధానిని డీఫేమ్ చేసేందుకు కుట్ర చేస్తున్నారని మండి పడ్డారు. అంతకు ముంది జార్జ్ సోరోస్ ప్రధాని మోదీపై కీలక వ్యాఖ్యలు చేశారు. "అదానీ అంశంతో ప్రధాని మోదీ చరిష్మాకు మచ్చ వస్తుంది. మోదీ సర్కార్ బలహీనమవుతుంది" అని అన్నారు. అంతే కాదు. దీనిపై ప్రధాని సమాధానమివ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కామెంట్స్‌కు స్మృతి ఇరానీ కౌంటర్ ఇచ్చారు. కొన్ని విదేశీ శక్తులు భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేసేందుకు చూస్తున్నారని మండి పడ్డారు. "దేశ ప్రజలందరూ గమనించాల్సిన విషయం ఇది. జార్జ్ సోరోస్ భారత దేశ ప్రజాస్వామ్యాన్ని దెబ్బ తీయాలని చూస్తున్నారు. ఇప్పటికే ఇలాంటి కుట్రల్ని తిప్పి కొట్టాం. మా అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించిన వాళ్లకు బుద్ధి చెప్పాం. ఈ సారి భారతీయులంతా ఏకమై జార్జ్ సోరోస్‌కు గట్టి బదులివ్వాలని కోరుకుంటున్నాను" – స్మృతి ఇరానీ, కేంద్ర మంత్రిజార్జ్ సోరోస్‌ను ఎకనామిక్ వార్ క్రిమినల్‌గా అభివర్ణించిన స్మృతి ఇరానీ...ఇప్పటికే ఎన్నో దేశాల అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకున్నారంటూ విమర్శించారు. "తనకు అనుకూలమైన ప్రభుత్వం ఉండాలనే దురుద్దేశంతో జార్జ్ సోరోస్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రధాని మోదీ చరిష్మాను దెబ్బ తీసేందుకు ఇక్కడి పార్టీలకు బిలియన్ డాలర్ల ఫండ్స్ ఇచ్చారనటానికి ఈ కామెంట్సే నిదర్శనం. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగింది. ఇదే విషయాన్ని ప్రపంచ దేశాల అధ్యక్షులు అంగీకరించారు. వాళ్లకు భారత్ చేసిన సాయానికి బదులుగా ఎంతో కృతజ్ఞతాపూర్వకంగా ఉంటున్నారు. కానీ కొందరు బడా వ్యాపారవేత్తలు మన దేశ ప్రజాస్వామ్యంపై దాడి చేసేందుకు ఇలా కుట్ర చేస్తున్నారు"– స్మృతి ఇరానీ, కేంద్ర మంత్రిఇలాంటి కుట్రల్ని భారత్ గతంలోనే తిప్పి కొట్టిన సంగతి జార్జ్ సోరోస్ గమనించాలని హెచ్చరించారు స్మృతి ఇరానీ. ప్రజాస్వామ్యమే భాత్‌కు బలం అని, అది ఎప్పటికీ చెక్కు చెదరదని స్పష్టం చేశారు.

## ఏడాదికోసారి తెరిచే వెయ్యేళ్ల శివాలయం



**భోపాల్ :**

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌కు 48 కిలోమీటర్ల దూరాన రాయ్‌సెన్ జిల్లాలో ఉన్న సోమేశ్వరాలయం శనివారం తెరుచుకోనుంది. ఏడాది పొడవునా మూసి ఉంచే ఈ ఆలయాన్ని మహా శివరాత్రి రోజున మాత్రమే తెరవడం ప్రత్యేకత. వెయ్యి అడుగుల ఎత్తయిన కొండపై ఉన్న ఈ శివాలయాన్ని 10వ శతాబ్దంలో నిర్మించగా పలువురు ముస్లిం రాజులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆలయాన్ని సామాన్య ప్రజల కోసం తెరవాలంటూ 1974లో ఉద్యమం జరిగింది. అప్పటి ముఖ్యమంత్రి ప్రకాష్ సేథీ సోమేశ్వరాలయం తాళం తీసి.. శివరాత్రి రోజున మాత్రమే పూజలు నిర్వహించేందుకు అనుమతించారు. ప్రస్తుతం పురావస్తుశాఖ నిర్వహణలో ఉన్న ఈ ఆలయాన్ని మహా శివరాత్రి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు 12 గంటలపాటు తెరుస్తారు. శనివారం నాటి పర్వదినానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఏడాది కూడా అధికసంఖ్యలో భక్తులు తరలివస్తారని భావిస్తున్నారు. అయిదు క్వింటాళ్ల కిచిడీ, పండ్లను భక్తులకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

# ఇక ఆఫ్‌లైన్ డిజిటల్ చెల్లింపులు

**ముంబై :**




దేశంలోని అతి పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆఫ్‌లైన్ డిజిటల్ చెల్లింపుల సౌకర్యాన్ని ప్రారంభించింది. తొలుత, పైలట్ ప్రాజెక్ట్ ఈ ఫెసిలిటీని ప్రారంభించింది. క్రంచ్‌ఫిష్ కంపెనీతో కలిసి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఈ ప్రయోగం చేస్తోంది. ఆఫ్‌లైన్ డిజిటల్ పేమెంట్స్ సొల్యూషన్స్‌లో భాగంగా వ్యాపారులు ఢ వినియోగదార్ల కోసం ఈ సౌకర్యాన్ని తీసుకు వచ్చింది. ఆర్‌బీఐ రెగ్యులేటరీ శాండ్‌బాక్స్ ప్రోగ్రాం కింద ఈ ఆఫ్‌లైన్ పే ప్రారంభమైంది. మొబైల్ నెట్‌వర్క్ లేకపోయినా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆఫ్‌లైన్ పే కింద అటు కస్టమర్‌లు ఢ ఇటు వ్యాపారులు చెల్లింపులు చేయగలరు చెల్లింపులను స్వీకరించగలరు. మన దేశంలో ఆఫ్‌లైన్ మోడ్‌లో డిజిటల్ చెల్లింపుల పరిష్కారాన్ని ప్రారంభించిన మొదటి బ్యాంక్‌గా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఇప్పుడు అవతరించింది. మొబైల్ నెట్‌వర్క్ తక్కువగా ఉన్నప్పటికీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆఫ్‌లైన్ పే సౌకర్యంతో ఇబ్బంది ఉండదు. మొబైల్ నెట్‌వర్క్ బలహీనంగా ఉండే చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లోనూ ఈ విధానం ద్వారా సులభంగా డిజిటల్ చెల్లింపులు చేయవచ్చు. మొబైల్ నెట్‌వర్క్ రద్దీ ఎక్కువగా ఉండే నగర ప్రాంతాల్లోనూ ఇది ఉపయోగపడుతుంది. భారీ పబ్లిక్ ఈవెంట్‌లు, ట్రేడ్ ఫెయిర్స్, ఎగ్జిబిషన్లలోనూ నగదు రహిత చెల్లింపులను ఆఫ్‌లైన్ పే కింద సులభంగా చేయవచ్చు. అదే విధంగా, సిగ్నల్స్ వీక్‌గా ఉండే భూగర్భ మెట్రో స్టేషన్లు, పార్కింగ్ స్థలాలు, నెట్‌వర్క్ బ్లైండ్ స్పాట్‌లు అయిన రిటైల్ స్టోర్లలో లావాదేవీలు సులభంగా చేయవచ్చు. విమానాలు, రైళ్లు లేదా నౌకల్లో కూడా నెట్‌వర్క్ లేకుండా చెల్లింపు చేయవచ్చు. ఈ రకమైన చెల్లింపుల విధానంలో, ఆర్‌బీఐ రెగ్యులేటరీ శాండ్‌బాక్స్ ప్రోగ్రాం కింద పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభమైన మొదటి డిజిటల్ పేమెంట్స్ సొల్యూషన్ ఇది. ఆర్‌బీఐ శాండ్‌బాక్స్ ప్రోగ్రాం కింద, బ్యాంక్ రెగ్యులేటర్‌తో కలిసి ఈ ప్రాజెక్ట్ మీద హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గట్టిగా పని చేస్తోంది. ఆర్‌బీఐ ద్వారా, క్రంచ్ ఫిష్ భాగస్వామ్యంతో 2022 సెప్టెంబర్ నెలలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు చెందిన ఈ ఆఫ్‌లైన్ పేమెంట్ అప్లికేషన్‌ను డెవలప్ చేశారు. ఆర్‌బీఐ నుంచి ఇది గ్రీన్ సిగ్నల్ పొందింది,


(మిగతా 2లో)


## చాట్ జీపీటీకి పోటీగా బాట్ చాట్

**ముంబై :**

అత్యంత అధునాతన కృత్రిమ మేధ ఆధారిత చాట్ బాట్ ను అభివృద్ధి చేసుకోవడంలో దిగ్గజ టెక్ కంపెనీలు తమ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేస్తున్నాయి. ప్రస్తుతం దీనిపైనే కంపెనీల మధ్య పోటీ నెలకొంది. 'ఓపెన్ ఏఐ' సంస్థ "చాట్ జీపీటీ" ఎంతటి సంచలనం సృష్టిస్తుందో ప్రత్యేకంగా చెప్పే అవసరం లేదు. ఈ నేపథ్యంలోనే ఇతర కంపెనీలు "చాట్ జీపీటీ" తరహా చాట్ బాట్ లను ప్రవేశపెడుతున్నాయి. గూగుల్ ఇప్పటికే "బార్డ్"ను తీసుకొచ్చింది. మైక్రోసాఫ్ట్ 'ఓపెన్ ఏఐ' సంస్థతో కలిసి "చాట్ జీపీటీ"ని మరింత అభివృద్ధి చేస్తోంది. ఈ నేపథ్యంలో పోటీలో ముందుండడానికి గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ కీలక సూచనలు


(మిగతా 2లో)


# సీబీఐ విచారణకు లైన్ క్లియర్

**న్యూఢిల్లీ :**



ఫామ్ హౌస్ కేసులో సీబీఐ విచారణకు అడ్డంకులు తొలగిపోయాయి. సీబీఐ విచారణకు ఆదేశిస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. సీబీఐని తాము నియంత్రించలేమని స్పష్టం చేసింది. దీంతో సీబీఐ విచారణకు అటంకాలు లేనట్లయింది. తదుపరి విచారణను ఇరవై ఏడో తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. విచారణ సమయంలో తెలంగాణ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన దుష్యంత్ దవే ఈ కేసులో ఆధారాలన్నీ బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నాయని ఈ క్రమంమలో కేసును సీబీఐ కి ఎలా అప్పగిస్తారని వాదించారు. కేసుపై వాదనల కోసం మరింత సమయం కావాలని కోరారు. ఈ కేసులో సీబీఐ ఒత్తిడి చేయకుండా ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. అయితే ధర్మాసనం మాత్రం సీబీఐని తాము నియంత్రించలేమని స్పష్టం చేసి తదుపరి విచారణను 27వ తేదీకి వాయిదా వేసింది. నిజానికి పిటిషన్ వేసినప్పుడు ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు తీర్పు అమలుపై స్టే కోరినా సుప్రీంకోర్టు ఇవ్వలేదు. అయినా సిట్ వద్ద ఉన్న డీటెయిల్స్ ఇవ్వడానికి తెంగాణ సీఎస్ సిద్ధం కాలేదు. వాటి కోసం ఎస్పీ స్థాయి అధికారి సీఎస్ కి ఆరుసార్లు లేఖ రాశారు. సుప్రీంలో విచారణ తర్వాత ఇస్తామని మౌఖికంగా సమాధఆనం చెబుతున్నారు. అందుకే శుక్రవారం ఏం జరగబోతుందని ఉత్కంఠ నెలకొంది. హైకోర్టు తీర్పును అమలు చేయడం లేదని శుక్రవారం విచారణ తర్వాత కోర్టు ధిక్కరణ కేసు ఫైల్ చేయనున్నట్లు సీబీఐ వర్గాలు చెబుతున్నాయి. అయితే సుప్రీంకోర్టులో అనుకూల తీర్పు రాకపోతే.. వెంటనే ఫైల్స్ అన్నీ సిట్ అధికారులు సీబీఐకి ఇచ్చే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. లేకపోతే కోర్టు ధిక్కరణ కింద అధికారులే ఎక్కువగా ఇబ్బంది పడతారు. సీబీఐ విచారణ కూడా ఎదుర్కోవాల్సి రావొచ్చన్న అనుమానాలు ఉన్నాయి. ఫామ్ హౌస్ కును బీఆర్ఎస్ ..,బీజేపీపై రాజకీయ పోరాటానికి ఆయుధంగా ఎంచుకుంది. కానీ అనూహ్యంగా ఇది సీబీఐ చేతుల్లోకి వెళ్తూండటం ఆ పార్టీ నేతల్ని ఆందోళనకు గురి చేస్తోంది. సాక్ష్యాలన్నీ బీజేపీ నేతలకు వ్యతిరేకంగా ఉంటాయని.. సీబీఐ నిష్పాక్షికంగా పని చేయడం లేదని.. వారి చేతుల్లోకి వెళ్తే ధ్వంసం చేస్తారని వాదిస్తున్నారు. అయితే పైకి ఇలా చెప్పినా కేసును


(మిగతా 2లో)

# హిందువుల ముఖ్యమైన పండుగ శివరాత్రి



**ప్రజా తపన**

హిందూమతంలో పండుగలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఆ పండుగలలో కూడా అత్యంత విశిష్టమైనటువంటి పండుగ మహాశివరాత్రి. ప్రతి ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు చంద్రుడు శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర యుక్తుడైనప్పుడు వస్తుంది. శివరాత్రి రోజున ఉపవాసం ఉండి, జాగారం చేస్తే పాపాలన్ని నశిస్తాయని పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం. ఉదయాన్నే లేచి తలస్నానం చేసి పూలు ఫలాలతో శివునికి పూజ చేస్తారు. పరమ శంకరుడు బోలా శంకరుడు దేవాతి దేవుడని అనేక పేర్లతో శివుని పిలవడం కద్దు. ఈ శివుని లింగాకారంలో పూజలు చేయడం అనాది సంప్రదాయం అలాంటి లింగాలలో జ్యోతిర్లింగాల ప్రత్యేకత ఎంత చెప్పుకున్న తక్కువే. అసలు జ్యోతిర్లింగం అంటే ఒక నమ్మకం ప్రకారం పరమశివుడు ఉత్తరా నక్షత్రాన ఒక రాత్రి ఈ భూమిపై అవతరించాడని శివపురాణంలో చెప్పబడింది. జ్యోతిర్లింగం అంటే శివుడు కొలువై ఉన్న దివ్య క్షేత్రం జ్యోతిర్లింగాలు మొత్తం 64 ఉన్నప్పటికీ వాటిలో 12 మాత్రమే చాలా ప్రాముఖ్యతను గడించాయి. లింగాకారం శివుని యొక్క పవిత్ర స్వభావాన్ని తెలియజేస్తుంది.

### మొదటిది గుజరాత్ లోని శ్రీ సోమనాథ జ్యోతిర్లింగ దివ్యక్షేత్రం.

గుజరాత్ రాష్ట్రంలోని ప్రభాస్ పటాన్ గ్రామం వద్ద సోమనాథ్ క్షేత్రం ఉంది. ఈ సోమనాథ జ్యోతిర్లింగ క్షేత్రం తొలి తీర్థయాత్ర కేంద్రంగా ప్రఖ్యాతి గరించింది. ఈ జ్యోతిర్లింగం 16 సార్లు ధ్వంసం కావించబడినప్పటికీ తిరిగి యధా స్థాయికి చేరుకోగలిగింది.

### రెండవ జ్యోతిర్లింగం శ్రీ మల్లికార్జున జ్యోతిర్లింగ దివ్యక్షేత్రం.

శ్రీశైల పర్వతం మీద వెలసిన ఈ దివ్య క్షేత్రం అత్యంత ఆకర్షణీయమైనటువంటిది. దక్షిణ కైలాసం అని కూడా దీనిని పిలుస్తారు ఇక్కడ శ్రీ మల్లికార్జునుడుగా కొలువై ఉన్నారు గొప్ప శైవ క్షేత్రాలలో దీనికి చాలా ప్రాధాన్యత ఉంది.

### మూడవది శ్రీ మహా కాళేశ్వర జ్యోతిర్లింగ దివ్య క్షేత్రం.

ఇది ఉజ్జయినిలోని మహాకాల్ అడవిలో క్షిప్రా నది ఒడ్డున వెలసిన జ్యోతిర్లింగం ఇది మధ్యప్రదేశ్లో ఒక ముఖ్యమైన పుణ్యక్షేత్రంగా ఎంతో ప్రసిద్ధిగాంచింది. మానవ జన్మ నుండి విముక్తి చేసే ప్రదేశంగా ఈ ప్రదేశానికి ఎంతో ప్రాశస్తం కూడా ఉంది.

### నాల్గవది శ్రీ ఓంకారేశ్వర జ్యోతిర్లింగ దివ్యక్షేత్రం.

ఈ జ్యోతిర్లింగం మధ్యప్రదేశ్ లోని నర్మదా నదిలో శివపురి అనే ద్వీపంలో ఉంది ఓంకార శబ్దానికి ప్రభువు ఓంకారేశ్వర్.

### ఐదవ లింగం శ్రీ బైద్యనాథ్ జ్యోతిర్లింగ దివ్యక్షేత్రం.

ఈ బైద్యనాథ్ జ్యోతిర్లింగం జార?ండ్లోని సెంట్రల్ పరిగణాలలో దేవగిరి ప్రాంతంలో ఉంది. ప్రజలు ఈ జ్యోతిర్లింగాన్ని దర్శించడం ద్వారా మోక్ష ప్రాప్తి

కలుగుతుందని నమ్ముతారు పురాణ ప్రకారం రావణుడు శివ ధ్యానం చేసి శివకృపను పొందింది ఇక్కడే అని ఉవాచ.

### ఆరవది శ్రీ భీమశంకర జ్యోతిర్లింగ దివ్యక్షేత్రం.

ఇది మహారాష్ట్ర పూణేలోని సహ్యాద్రి ప్రాంతంలో భీమా నది ఒడ్డున ఉంది. ఈ జ్యోతిర్లింగం ఉనికి గురించి కుంభకర్ణ కుమారుడైన భీమ కాలంనాటిదని, విష్ణు మీద ప్రతీకరేజ్తో భీముడు రగిలిపోయే ఘట్టం ఈ పురాణంలో ఉన్నది.

### ఏడవది శ్రీ రామేశ్వర జ్యోతిర్లింగ దివ్యక్షేత్రం.

తమిళనాడులోని సేతు తీరంలో రామేశ్వరం ద్వీపంలో ఉన్నది ఈ దివ్య క్షేత్రం 12 జ్యోతిర్లింగాలకు దక్షిణ భాగం. ఈ జ్యోతిర్లింగ దివ్యక్షేత్రం రామాయణ గాథలో రాముడు విజయానికి సంబంధించినదై ఉంది. రావణుడు చంపడానికి రాముడు ఈ జ్యోతిర్లింగా ఆశీర్వాదం పొందాడని ఒక ప్రతీతి.

### ఎనిమిదవది శ్రీ నగనాథ జ్యోతిర్లింగ దివ్య క్షేత్రం.

నగనాథ ఆలయంగా పిలుచుకునే ఈ దివ్య క్షేత్రం గోమతి ద్వారకా మరియు గుజరాత్ లోని సౌరాష్ట్ర తీరంలోని బైట్ ద్వారకా ద్వీపం మధ్య మార్గంలో ఉంది.

### తొమ్మిదవది శ్రీ కాశీ విశ్వనాథ్ జ్యోతిర్లింగ దివ్యక్షేత్రం.

ప్రపంచంలోనే అత్యంత గౌరవం పొందిన ప్రదేశం కాశి ఇది వారణాసిలో ఉంది వారణాసిలో ఇతర దేవతలపై ఆధిపత్యాన్ని చూపించిన మొట్టమొదటి జ్యోతిర్లింగం. పరమశివుడు స్వయంగా ఇక్కడ నివసిస్తూ భక్తుల కోర్కెలను తీర్చి వారిలో నమ్మకం పెంపొందించేలాగా చేస్తాడని భక్తుల నమ్మకం.

### పదవది శ్రీథం త్రయంబకేశ్వర జ్యోతిర్లింగ దివ్య క్షేత్రం.

ఈ త్రయంబకేశ్వర దేవాలయం నాసిక్కు 30 కిలోమీటర్ దూరంలో ఉంది ఈ దేవాలయం గోదావరి నదికి మూలంగా పరిగణించబడుతుంది. మహారాష్ట్రలో ఈ జ్యోతిర్లింగం ప్రతి ఒక్క భక్తుల కోరికలను తీరుస్తూ వస్తుందని హిందువులు నమ్ముతారు.

### 11వది శ్రీ కేదార్నాథ్ జ్యోతిర్లింగం.


భారతదేశంలో అతి పవిత్రమైన యాత్ర స్థలాల్లో ఈ కేదార్నాథ్ దేవాలయం కూడా ఒకటి. హిమాలయ ప్రవక్త స్త్రీలలో ఈ దేవాలయం ఉంది జ్యోతిర్లింగానికి చెందిన ఈ ఆలయం సంవత్సరంలో ఆరు నెలల మాత్రమే తెరిచి ఉంటుంది.

### 12వది శ్రీ ఘృశ్నేశ్వర్ జ్యోతిర్లింగ దివ్యక్షేత్రం.

మహారాష్ట్రలోని ఔరంగాబాద్ సమీపంలోని దౌలతాబాద్ కు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ జ్యోతిర్లింగం అజంతా ఎల్లోరా గుహల సమీపంలో ఉన్న అతి సుందరమైన పర్యాటక ప్రదేశం. అహల్యా బై హొల్కర్ ఈ ఆలయాన్ని నిర్మించారు.

# కాళి ఉపసకుడు, ఆధ్యాత్మిక గురువు,స్వామి వివేకానంద వారి గురువర్యులు రామకృష్ణ పరమహంస

**-నేడు ఆయన జయంతి**



శ్రీ రామకృష్ణ పరమహంస అసలు పేరు గధాధర్ ఛటోపాధ్యాయ. ఇతను ఫిబ్రవరి 18, 1836న జన్మించాడు. 19 వ శతాబ్దపు "బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనం" లో ఈయన ప్రభావము చాలా ఉంది. ఆగష్టు 16, 1886న మరణించాడు. ఈయన ఒక ఆధ్యాత్మిక గురువు. విభిన్న మతాలు భగవంతుడిని చేరడానికి విభిన్న మార్గాలు అని అనుభవపూర్వకంగా మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి.తనకి ఇష్టం లేకపోయినా గాని శిష్యుల కోరిక మేరకు శ్రీరామకృష్ణ పరమహంస ఒకరోజు పల్లకిలో కూర్చుని ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్తున్నారు. వారు వెళ్తున్న మార్గంలో ఒక వేశ్య వాడ వచ్చింది, చీకటి పడింది. విటుల కోసం ఎదురుచూస్తూ వేశ్యలు వారి ఇంటి గుమ్మం ముందు నిల్చుని ఉన్నారు. ఆ దృశ్యాన్ని రామకృష్ణ పరమహంస పల్లకిలో నుండి చూశారు. వెంటనే ఆ పల్లకి నుండి రామకృష్ణ పరమహంస బయటికి వచ్చి ఆ వేశ్యల దగ్గరికి వెళ్ళి వారి పాదాలకు మనస్ఫూర్తిగా, భక్తిభావనతో నమస్కారం చేస్తున్నారు. ఏమి జరుగుతుందో తెలియని ఆశ్చర్యంలో మునిగిపోయిన శిష్యులందరూ రామకృష్ణ పరమహంస గారిని తిరిగి పల్లకిలో కూర్చోబెట్టి కాళిమాత ఆలయానికి తీసుకువచ్చారు. శిష్యులందరూ.. "ఏంటిది గురువు గారు.. పల్లకి నుండి దూకి వేశ్యల కాళ్ళమీద పడి మొక్కడం ఏంటండి.." అని వినమ్రంగా అడిగారు.. దానికి పరమహంస "వాళ్ళు వేశ్యలుగా కనపడ్డారా మీకు.. నాకు మాత్రం సాయంత్రం వేళలో అన్ని చోట్ల అందరి రూపంలో నిలబడి నా తల్లి కాళిమాత నన్ను ఆప్యాయంగా పిలుస్తున్నట్టుగా అనిపించింది.." అని అన్నారు. ఈ సమాధానం వినేసరికి శిష్యులందరి హృదయంలో జ్ఞాన సూర్యుడు ఉదయించాడు. ప్రతి ఒక్కరి పుట్టుకకు ఒక కారణం ఖచ్చితంగా ఉంటుంది. ఇక్కడ పనికిరాని వాడు అంటూ ఎవరూ లేరు. ఒకరు స్వాతంత్రం సాధించడానికి పుడితే ఇంకొకరు సైంటిస్ట్ గా నూతన ఆవిష్కరణల కోసం పుట్టారు. ఒకరు డాక్టర్ గా ప్రాణాలను రక్షించడానికి పుడితే మరొకరు జవానుగా దేశ రక్షణ కోసం పుట్టారు. తమలోని శక్తిని, తమ విలువను పరిపూర్ణంగా తెలుసుకున్న వారే మహాత్ములుగా ఎదిగారు.. వారే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. రామకృష్ణ పరమహంస గారి జన్మకు కారణం సకల ప్రాణులను చైతన్య పరచడం. ఆధ్యాత్మిక తత్వమే సకల జనులను ఉన్నతులగా తీర్చిదిద్దుతుందని, ఆధ్యాత్మిక తత్వమే జనులకు ఉన్నతులగా తీర్చిదిద్దుతుందని, ఆధ్యాత్మిక తత్వమే జనులకు పరిపూర్ణ మనశ్శాంతిని కల్పిస్తుంది.. అని ఆచరించి, జీవించి, బోధించి ఎంతోమంది జీవితాలను కేవలం కొన్ని క్షణాలలో మార్చిన గురువు రామకృష్ణ పరమహంస. తల్లిదండ్రులు పరమహంసకు పెట్టిన పేరు గదాధర్, పశ్చిమ బెంగాల్ లోని కామార్పుకూర్ అనే మారుమూల గ్రామంలో అతిపేద తల్లిదండ్రులకు వారు జన్మించారు. పరమహంస గారికి చిన్నతనం నుండి చదువులు గాని, డబ్బు సంపాదించడం అనే వాటి మీద అస్సలు ఇష్టం ఉండకపోయేది. కాని లలితకళలు, చిత్రలేఖనం, ప్రకృతిని చిన్నతనం నుండి మనస్ఫూర్తిగా ప్రేమించేవారు. పాఠశాలకు వెళ్ళి ఉపాధ్యాయులు చెప్పే పాఠాల కన్నా సాధువుల బోధనలే శ్రద్ధగా వినేవారు. అప్పటి వరకు వారి జీవితం సాధారణంగానే సాగిపోయింది కాని కొంత కాలానికి పరిస్థితుల మూలంగా దక్షిణేశ్వరంలోని కాళిమాత దేవాలయంలో పూజారిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత వారి జీవితం సమూలంగా మారిపోయింది.కాళిమాత దర్శనం:పూజారిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి గర్భగుడిలో ఉన్న కాళిమాత ప్రతిమను చూస్తూ "ఈ రూపంలో ఉన్నది నిజంగా కాళిమాత యేనా లేదంటే ఉట్టి జీవంలేని రాయి మాత్రమేనా" అని తదేకంగా చూసేవారు. ఇందులో నిజంగా దేవత ఉంటే ఖచ్చితంగా నాకు కనిపించాలి, మాట్లాడాలి, నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి అని కాళిమాత ప్రత్యక్షం కావాలని ప్రార్ధనలను ప్రారంభించారు. చిన్నపిల్లవాడిని కన్నతల్లి ఒంటరిగా ఒదిలిపెడితే ఆ పిల్లవాడు అమ్మకోసం ఎలా ఏడుస్తారో అలా అమ్మ దర్శనం కోసం కన్నీటితో వేడుకునేవారు.. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా ఆలయం, అడవి అన్న ప్రాంతం లేకుండా కాళిమాత దర్శనం అయ్యేంత వరకు ప్రార్ధన ఆపలేదు. ఒక దివ్య రోజునాడు కాళిమాత దర్శనం పరమహంసకు కలిగింది. ఇలా ఒక్కరోజు జరగలేదు.. ఆయన ఎప్పుడు ఆర్తితో పిలిచినా గాని కన్నబిడ్డను చేరుకునే తల్లిలా ప్రేమతో అమ్మవారు దర్శన భాగ్యం కల్పించేవారు. రామకృష్ణ పరమహంస, శారదామాతలకు చిన్నతనంలోనే వివాహం జరిగినా కాని సంతానం, సంసార బంధంతో సమస్త మానవాళికి చెయ్యవలసినవి చెయ్యలేమని దంపతులిద్దరూ శారీరకంగా జీవితాంతం కలవకుండా బ్రహ్మచర్యం పాటించారు. రామకృష్ణ పరమహంస గారి గురువు తోతాపురి. ఆయన బోధనలతో పరమహంసకు తాను ఎవరో తన పుట్టుకకు అర్ధం ఏమిటో తెలుసుకున్నారు. ఇక అప్పటి నుండి తన బోధనలను విశ్వవ్యాప్తం చేశారు. హిందూ మతం నుండి మాత్రమే కాదు ఇస్లాం, క్రైస్తవం మొదలైన మతాలవారు పరమహంస వద్దకు వచ్చి జీవితంలోని ఆనందాన్ని పొందేవారు. ఈ క్రమంలోనే అప్పటివరకు ఎన్నో అనుమానాలతో ఉన్న నరేంద్రనాథ్ దత్తా రామకృష్ణ పరమహంసను కలుసుకుని ఆయన స్పర్శతో భగవంతుని దర్శన అనుభూతికి లోనై స్వామి వివేకనందునిగా ప్రపంచ చీకటిలో ఒక జ్ఞాన కాగడా ద్వారా వెలుగునందిస్తున్నారు .పరమహంసుల అద్వైత తత్వం.ఒక లక్ష్యానికి తమకు తోచినట్టుగా ఒక మార్గాన్ని నిర్దేశించు కున్నట్టే దైవాన్ని చేరుకోవడానికి మనుషులు అనేక మార్గాలు నిర్మించుకున్నారు.. ఆ మార్గాలే వివిధ మతాలు.ప్రతి ఒక్క ప్రాణిలో భగవంతుడు ఉంటాడు. ప్రతి ఒక్క వస్తువు భగవంతుని అద్భుత సృష్టి.సృష్టి అంతా ఒకే శరీరంలో ఉంది ఆ శరీరమే భగవంతుడు.ఉన్నది ఒక్కడే భగవంతుడు కాని పేర్లు అనేకం, శరీరాలు అనేకం.కామం, స్వార్ధం, ఈర్ష్య, కోపం మొదలైన వాటిని వీడితేనే భగవంతుని దర్శనం కలుగుతుంది. వీటి మూలంగానే మానవుడు కర్మ చక్రంలో బంధిగా ఉంటున్నాడు. వీటిని వదిలినప్పుడు మాత్రమే ప్రతి ఒక్కరిలో దేవుడిని చూడవచ్చు.ప్రతి ఒక్కరిలో భగవంతుడు ఉన్నాడు కనుక ప్రాణులకు సేవ చేస్తే ఆ సేవ భగవంతునికి చేసినట్టే.రాముడు, కృష్ణుని కలయికయే రామకృష్ణ పరమహంస అని ఆయన శిష్యులు విశ్వసిస్తారు. కులాలు మతాలలో ఉన్న భేదాలను, మూఢనమ్మకాలను రూపుమాపి ప్రతి ఒక్కరిలో మనస్ఫూర్తిగా దేవుడిని దర్శించమని ఆయన బోధించారు. రామకృష్ణ పరమహంస గారు మరణించి ఇప్పటికి 131సంవత్సరాలైనా గాని ఆయన సందేశం నిరంతరం కొనసాగాలని దేశంలో ఎన్నో వందల రామకృష్ణ మఠాలను ఆయన గౌరవ శిష్యులు స్థాపించి యువకులకు మార్గనిర్దేశం చేస్తున్నారు. ఆ యువకులలోనే ఎంతోమంది వివేకనందులు వస్తున్నారు.. నిజంగా ఒక్కరి పుట్టుక ఎంతోమంది జీవితాలను ఉన్నతంగా మార్చగలదు అన్నదానికి ఉత్తమ ఉదాహరణ పరమహంస గారు.. ఇవ్వాల్టిరోజు ఈ భూమి మీదకు వచ్చిన రామకృష్ణ పరమహంస గారికి శతకోటి జన్మదిన శుభాకాంక్షలు.

# చాట్ జీపీటీకి పోటీగా బాట్ చాట్

(మొదటిపేజీ తరువాయి)

చేశారు.తమ చాట్ బాట్ టెస్టింగ్ కోసం ప్రతిరోజు తమ ఉద్యోగులు 2-4 గంటలు సమయాన్ని వెచ్చించాలని చెప్పారు. ఈ మేరకు ఉద్యోగులకు మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. "చాట్ జీపీటీ" కంటే మెరుగైన చాట్ బాట్ కోసం గూగుల్ తమ లాండా (లాంగ్వేజ్ మోడల్ ఫర్ డైలాగ్ అప్లికేషన్స్-ఒజీఓఆం) సాయంతో బార్డ్ ప్రవేశపెట్టింది. అయితే, దాన్ని మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది. బార్డ్ సమర్ధంగా పనిచేసేందుకు కొత్త పద్ధతులను గూగుల్ అమలు చేస్తోంది.ప్రజలకు అందుబాటులోకి తెచ్చేముందు తమ ఉద్యోగులతో బార్డ్ ను టెస్ట్ చేయిస్తోంది గూగుల్. ఇటీవల చాట్ జీపీటీకి పోటీగా గూగుల్ తమ చాట్ బాట్ "బార్డ్"ను ప్రవేశపెట్టిన రోజే ఓ ప్రశ్నకు "బార్డ్" తప్పుడు సమాచారం ఇవ్వడంతో గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ దాదాపు రూ.8 లక్షల కోట్ల మార్కెట్ విలువను కోల్పోయిన విషయం తెలిసిందే. దీంతో గూగుల్ మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. కాగా, కొన్ని రోజుల క్రితమే మైక్రోసాఫ్ట్ "చాట్ జీపీటీ" ఆధారిత కొత్త బింగ్ సెర్చ్, ఎడ్జ్ బ్రౌజర్ ను ప్రారంభించింది.

# సీబీఐ విచారణకు లైన్ క్లియర్

(మొదటిపేజీ తరువాయి)

చివరికి ఎమ్మెల్యేల దగ్గరకు తీసుకు వస్తే అది బీఆర్ఎస్ నేతలపై ఒత్తిడి పెంచుతుంది. రాజకీయంగా కీలక పరిణామాలకు కారణం అవుతుంది. అందుకే.., వీలైనంత వరకూ అత్యున్నత స్థాయిలో న్యాయపోరాటం చేసి కేసు సీబీఐకి వెళ్లకుండా చూడాలనుకుంటున్నారు. కానీ సుప్రీంకోర్టులోనూ అనుకూల ఫలితం రావడం లేదు. ఫాంహౌస్ కేసు విచారించేందుకు సీబీఐ అధికారులు ప్రత్యేక బృందంగా ఏర్పడ్డారన్న ప్రచారం జరుగుతోంది. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ఎఫ్ఐఆర్, ఆనాటి ఫుటేజీని పరిశీలించారు. సీఏం వద్దకు ఎవరు చేరవేశారో కాల్ డేటా, టవర్ లొకేషన్స్ పరిశీలించారు. పోలీస్ అధికారుల టైమింగ్స్, ఎమ్మెల్యేల స్పై కెమెరాలను సరిచూసుకున్నారు. టెక్నికల్ గా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే ఎవరెవరని విచారించాలో ప్లాన్ చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు సీబీఐ ఏం చేస్తుందన్నది కీలకంగా మారింది.

# ఇక ఆఫ్‌లైన్ డిజిటల్ చెల్లింపులు

(మొదటిపేజీ తరువాయి)

తద్వారా దీనిని రెగ్యులేటరీ శాండ్‌బాక్స్ నుంచి యాక్సెస్ చేయవచ్చు. క్రంచ్ ఫిష్ డిజిటల్ క్యాష్ ంః అనేది నాస్‌డాక్‌లో లిస్టయిన క్రంచ్ ఫిష్ ంఃకి చెందిన అనుబంధ సంస్థ. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రారంభించిన పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, దేశంలో ఆఫ్‌లైన్ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# 23న టీడీపీలో కన్నా లక్ష్మీనారాయణ

**గుంటూరు :**

కన్నా లక్ష్మీనారాయణ.. గుంటూరులోనే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే సీనియర్ నేత, వైఎస్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్‌లో మంత్రిగా కూడా పని చేశారు. ఒకానొక దశలో ముఖ్యమంత్రి జాబితాలో కూడా కన్నా పేరు వినిపించింది. అంతటి సీనియర్ నేత పరిస్థితులు, మారిన రాజకీయాల కారణంగా కాంగ్రెస్‌ను వీడి బీజేపీలోకి వచ్చారు. వచ్చీరాగానే ఏకంగా ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు బీజేపీకి కూడా రాజీనామా చేసి తర్వాత ఏ పార్టీలో చేరుతారనే చర్చ జోరుగా సాగుతోంది. కన్నా లక్ష్మీనారాయణ తెలుగుదేశం వైపు మొగ్గుతున్నారని అనుచరులు చెబుతున్నారు. ఈ మధ్య కాలంలోనే కాపు రిజర్వేషన్ల అంశం వచ్చినప్పుడు చంద్రబాబును పొగిడారు కన్నా లక్ష్మీనారాయణ. బీజేపీ తీరుపై కన్నా లక్ష్మీనారాయణ అసంతృప్తిగా ఉన్నారనే సమాచారం అందుకున్న పార్టీ ఆయన్ని ఆహ్వానించడానికి క్యూ కట్టారు. అలా ఆహ్వానించిన పార్టీల్లో టీడీపీ, జనసేన, వైసీపీ ఉన్నాయి. ఆయన మాత్రం అన్ని అంచనాలు వేసుకున్న తర్వాత... అనుచరులతో మాట్లాడిన తర్వాత ఓ నిర్ణయానికి వచ్చారని సన్నిహితులు చెబుతున్నారు. ఇటీవల విశాఖలో కాపు సంఘాల నేతృత్వంలో జరిగిన సమావేశంలో జీవీఎల్ నరసింహారావుకు సన్మానం చేశారు. పార్లమెంట్‌లో కాపు రిజర్వేషన్ల అంశంపై జీవీఎల్ ఓ ప్రశ్న వేశారని ఈ సన్మానం చేశారు. కేంద్రం తెచ్చిన పది శాతం ఈడబ్ల్యూఎస్ కోటా రిజర్వేషన్లలో ఐదు శాతం కాపులకు కేటాయిస్తూ చంద్రబాబు ప్రభుత్వం చట్టం చేసింది. ఇక సర్టిఫికెట్లు జారీ చేయడమే మిగిలి ఉన్న సమయంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ రిజర్వేషన్లు చెల్లవని క్యాన్సిల్ చేసింది. ఈ అంశంపై పార్లమెంట్‌లో జీవీఎల్ ఓ ప్రశ్న అడిగారు. చంద్రబాబు హయాంలో ఇచ్చిన కాపు రిజర్వేషన్లు చెల్లుతాయా అని ప్రశ్నించారు. అవి చట్టబద్ధంగానే ఉన్నాయని చెల్లుతాయని కేంద్రం సమాధానం ఇచ్చింది. అలా తాను ప్రశ్న అడిగినందుకే ఆ సమాధానం వచ్చిందని జీవీఎల్ నరసింహారావు కాపు సంఘాలతో సన్మానాలు చేయించుకున్నారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఇది కన్నా లక్ష్మీనారాయణకు కోపం తెప్పించిందని చెబుతున్నారు. దీనిపై మాట్లాడిన కన్నా లక్ష్మీనారాయణ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాపు రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తెచ్చారని.. ఆర్థిక, సామాజిక పరిస్థితులపై అధ్యయనం చేశారన్నారు. చంద్రబాబు ఈ రిజర్వేషన్లను పూర్తి చేశారన్నారు. చంద్రబాబు ఇచ్చిన రిజర్వేషన్లను ప్రభుత్వం తొలగించిందని.. కన్నా చెప్పకనే చెప్పారు. ఈడబ్ల్యూఎస్ కోటా కిందకాపులకు రిజర్వేషన్లు పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. జనసేన విషయంలో బీజేపీ నేతలు చేస్తున్న ప్రకటనలపైనా కన్నా అభ్యంతరం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ .. తన నిర్ణయాలను తాను తీసుకోనివ్వాలని ఇతరులు ప్రభావితం చేసే ప్రయత్నం చేయవద్దని సూచించారు. ఆయన నిర్ణయం ఆయన తీసుకుంటారని స్పష్టం చేశారు. "సోము వీర్రాజు ప్రవర్తన నచ్చకే పార్టీని వీడుతున్నా. ఆయన వల్లే పార్టీలో ఇమడలేకపోయా. పార్టీతో చర్చించకుండా జీవీఎల్ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. రంగా పేరు క్రిష్ణా జిల్లాకు పెట్టాలని గతంలోనే ఉద్యమం చేశాం. అప్పుడే జీవీఎల్ ఉద్యమంలో పాల్గొంటే బాగుండేది. కొందరు ఓవర్ నైట్ స్టార్ నేత కావాలని ప్రయత్నిస్తున్నారు. సోము వీర్రాజు అధ్యక్షుడు అయ్యాక పార్టీలో పరిస్థితులు మారాయి" -కన్నా లక్ష్మీ నారాయణ

# గృహసారధులు వర్సెస్ సాధికారిక సారధులు

**కాకినాడ :**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సొంత పార్టీలో కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా జగ్గంపేటలో పర్యటిస్తున్న చంద్రబాబు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు. ప్రతి ముప్పై ఇళ్లకు టీడీపీ తరపున ఓ సాధికార సారధిని నియమించాని నిర్ణయించారు. వైసీపీ ప్రభుత్వం ప్రతి యాభై ఇళ్లకు ఓ వాలంటీర్ ను నియమించింది. తర్వాత పార్టీ తరపున అంటూ గృహసారధుల్ని నియమించింది. వీరిలో వాలంటీర్లకు ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం చెల్లిస్తున్నారు. రూ. ఐదు వేల వేతనానికి వాలంటీర్లు పని చేస్తున్నారు. వీరికి పెద్దగా పని ఉండనప్పటికీ.. ప్రతి యాభై ఇళ్ల వివరాలు.. ఆ కుటుంబాలకు సంబంధించిన సమస్త సమాచారం వారి దగ్గర ఉంటుంది. ఇది రాజకీయంగా కూడా ఎంతో కీలకమని భావిస్తున్నారు. అయితే ఎన్నికల సమయంలో వీరిపై ఆంక్షలు ఉండే అవకాశం ఉన్నందున పార్టీ తరపున గృహసారధుల్ని సీఎం జగన్ నియమించారు. వారికి తోడు సచివాలయ కన్వీనర్ల వ్యవస్థను కూడా తీసుకు వచ్చారు. ఇప్పుడు వారికి కౌంటర్‌గా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సాధికార సారధుల్ని నియమించాలని నిర్ణయించారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పనులు చేయించుకోలేకపోయమని కొంత మంది కార్యకర్తలు బాధపడ్డారని ఈ సారి మాత్రం ప్రత్యేక వ్యవస్థ పెట్టి అందరికీ న్యాయం చేస్తానని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఏ కార్యకర్తకు పని అవసరం అయినా పక్కా వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఇకపై పార్టీలో ఉన్న సెక్షన్ ఇన్‌ఛార్జ్ లందరినీ కుటుంబ సాధికార సారథులుగా పిలుస్తామన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించేలా వీళ్లు పనిచేస్తారని వివరించారు. సాధికార సారథులుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారథి విభాగం ఉంటుందని చెప్పారు. గతంలో రాజకీయ పార్టీల వ్యవస్థలు బూత్ స్థాయి వరకే ఉండేవి. బూత్ కమిటీల్లో ఉండే నేతలే దిగువ స్థాయి నేతలు., మిగతా వారంతా కార్యకర్తలు. ఇప్పుడు మరింత మైక్రో లెవల్‌కి రాజకీయ పార్టీలు తమ కార్యకలాపాల్ని తీసుకెళ్తున్నాయి. వైఎస్ఆర్‌సీపీ ఈ విషయంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. వాలంటీర్లతో ఆ పార్టీ గరిష్ట రాజకీయ ప్రయోజనం పొందుతోందన్న విమర్శలు ఉన్నాయి. చివరికి వాలంటీర్లకు దినపత్రిక కొనుగోలుకు కూడా డబ్బు లిస్తున్నారు. ఈ విధంగానూ లబ్ది పొందుత ^న్నారని చెబుతున్నారు. ఇప్పుడు టీడీపీ కూడా ఆ దిశగానే అడుగులు వేస్తోంది.

# త్వరలో టీటీడీ చిన్నారుల ఆస్పత్రి సేవలు

**తిరుపతి :**

చిన్న పిల్లల కోసం టీటీడీ నిర్మిస్తోన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అతి త్వరలో అందుబాటులోకి వస్తుందని ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. ఈ ఆసుపత్రిలో అవయవ మార్పిడికి సకల సదుపాయాలతో పాటు ఎయిర్ అంబులెన్స్ సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో తొలి చిన్న పిల్లల గుండె మార్పిడి ఆపరేషన్ చేయించుకున్న విశ్వేశ్వర్ ను టీటీడీ ఛైర్మన్ పరామర్శించారు. చిన్నారికి వైద్య చికిత్స అందించిన వైద్యులను వైవి సుబ్బారెడ్డి అభినందించారు. రాష్ట్రంలో పేద పిల్లల ప్రాణాలు కాపాడటానికి ? వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రూ 250 కోట్లతో నిర్మిస్తున్న చిన్న పిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకుని వస్తామని టీటీడీ ఛైర్మన్ చెప్పారు. ఈ ఆసుపత్రిలో అవయవ మార్పిడికి అవసరమైన అన్ని సదుపాయాలతోపాటు హెలిపాడ్ కూడా నిర్మిస్తామని తెలిపారు. శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం - గుండె చికిత్సల ఆసుపత్రిలో జనవరి 20వ తేదీన రాష్ట్రంలోనే తొలి చిన్న పిల్లల గుండె మార్పిడి ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించారు. అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం కెఎస్ ఆర్ అగ్రహారం కు చెందిన 15 సంవత్సరాల విశ్వేశ్వర్ కు వైద్యులు ఈ ఆపరేషన్ చేశారు. టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, జేఈవో సదా భార్గవితో కలసి ఆసుపత్రిలో విశ్వేశ్వర్ తో పాటు అతని తల్లి రాధమ్మను పరామర్శించారు. గుండె మార్పిడి ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృందంతో ఆపరేషన్ జరిగిన విధానం పై మాట్లాడారు. రాష్ట్రంలో చిన్న పిల్లలకు ప్రత్యేకంగా ఆసుపత్రి లేని లోటు తీర్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. 2021 అక్టోబర్ 11వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా శ్రీ పద్మావతి చిన్న పిల్లల గుండె ఆసుపత్రి ప్రారంభించామని తెలిపారు. 75 పడకలు గల ఆసుపత్రిలో ఐసియు పడకలు, 3 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, అధునాతన క్యాథ్ ల్యాబ్ ఉన్నాయన్నారు. డా. వై. ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాల కింద కేవలం 15 నెలల కాలంలోనే 1110 మంది చిన్న పిల్లలకు గుండె శస్త్రచికిత్సలు ఉచితంగా చేసినట్లు శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. విశ్వేశ్వర్ కు గుండె పూర్తిగా దెబ్బతిన్నందువల్ల గుండె మార్పిడి చేయాల్సి ఉందని చిన్నపిల్లల గుండె ఆసుపత్రి వైద్యులు నిర్ణయించారన్నారు. విశాఖపట్నంలో బ్రెయిన్ డెడ్ అయిన మహిళ గుండెను దానం చేయడానికి కుటుంబసభ్యులు సిద్ధంగా ఉన్నారని జీవన్ దాన్ ద్వారా తెలుసుకుని వారితో సంప్రదించారన్నారు. బాలుడి ప్రాణాలు కాపాడాలనే పట్టుదలతో వైద్యులు తిరుపతి నుండి కారులో విశాఖ వెళ్ళి అక్కడ గుండె తీసుకుని విమానంలో నాలుగు గంటల్లోగా ఆసుపత్రికి తీసుకుని వచ్చి విశ్వేశ్వర్ కు అమర్చారని తెలిపారు. చిన్నపిల్లల గుండె ఆసుపత్రి డైరెక్టర్డాక్టర్ ఎన్. శ్రీనాథ్ రెడ్డి - సీనియర్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ ఆధ్వర్యంలో సీనియర్ పీడియాట్రిక్ సి. టి. సర్జన్ డాక్టర్ కె. గణపతి సుబ్రమణ్యం, పీడియాట్రిక్ ఇంటెన్సివ్ అనస్థీటిస్ట్ డాక్టర్ ఎ. మధు యాదవ్, జీవన్ దాన్ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ రాంబాబు బృందం తో ఇతర వైద్య నిపుణులు, సిబ్బంది శ్రమించి ఈ ఆపరేషన్ విజయవంతం చేశారని ఛైర్మన్ అభినందించారుగుండె తరలింపు కోసం విశాఖ పట్నం, తిరుపతి జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఎయిర్‌పోర్టు నుండి ఆసుపత్రి వరకు ప్రత్యేక గ్రీన్‌కారిడార్ ఏర్పాటుచేసి నిర్దేశిత వ్యవధిలో గుండెను తీసుకొచ్చేలా కృషి చేసిన వారందరినీ అభినందించారు. మరో నాలుగైదు రోజుల్లో విశ్వేశ్వర్ ను డిశ్చార్జ్ చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్డ్ ఆసుపత్రి ప్రత్యేకాధికారి డాక్టర్ రెడ్డెప్ప రెడ్డి , చిన్నపిల్లల గుండె ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ భరత్ తో పాటు ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

# ఆగని ఏబీవీ రగడ...

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు వ్యవహారంలో ఏపీ ప్రభుత్వ దూకుడుకు కేంద్రం బ్రేకులు వేసింది. ఏబీ వెంకటేశ్వరరావును ఉద్యోగం నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఫిర్యాదుపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఏబీ వెంకటేశ్వర రావుకు 2024 మే 31 వరకూ రెండు ఇంక్రిమెంట్లు నిలిపేయాలని సూచించింది. ఈ మేరకు ఏపీ సీఎస్‌కు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి లేఖ అందింది. ఆంధ్రప్రదేశ్ నిఘా విభాగం మాజీ అధిపతి, సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావును డిస్మిస్ చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపలేదు. ఏబీ వెంకటేశ్వరరావును ఉద్యోగం నుంచి తొలగించడానికి, తప్పనిసరిగా పదవీ విరమణ చేయించడానికి వీల్లేదని స్పష్టం కేంద్రం చేసింది. ఆయనపై చర్యలుగా 2024 మే 31వ తేదీ వరకూ రెండు ఇంక్రిమెంట్లు మాత్రం నిలిపేయాలని సూచించింది. ఈ మేరకు చర్య తీసుకుని ఆ విషయాన్ని తమకు తెలియజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. . ఈ మేరకు కేంద్ర హోంశాఖ అండర్ సెక్రటరీ సంజీవ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖను పంపారు. కేంద్ర హోం శాఖ నుంచి ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహర్‌రెడ్డికి జనవరి 10న లేఖ రాశారు. తాజాగా ఈ లేఖ వెలుగుచూసింది. భద్రత, నిఘా పరికరాల కొనుగోలు వ్యవహారంలో అవకతవకలకు పాల్పడ్డారంటూ ఏబీ వెంకటేశ్వరరావుపై రాష్ట్ర ప్రభుత్వం అభియోగాలు మోపింది. ఆయనను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేయాలంటూ 2021 డిసెంబరు 16న కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. గత రెండేళ్లుగా ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్‌లో ఉన్నారు. గతంలో ఆయనపై విధించిన సస్పెన్షన్ ఎత్తేసినా మళ్లీ ఆయనపై ప్రభుత్వం వేటు వేసింది. ఏబీ వెంకటేశ్వరరావును శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఏ మేరకు పెనాల్టీ విధించాలో సూచించాలో కూడా కేంద్ర హోంశాఖ సూచించింది. మరోవైపు ఏబీని విధుల నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం యూపీఎస్సీని గతేడాది ఫిబ్రవరిలో కోరింది. దీంతో రెండు ఇంక్రిమెంట్లు మాత్రమే నిలిపేయాలని యూపీఎస్సీ సిఫార్సు చేసింది. ఇదే విషయాన్ని తెలియజేస్తూ డిస్మిస్ చేయడానికి యూపీఎస్సీ సిఫార్సు చేయలేదని పేర్కొంటూ కేంద్ర హోంశాఖ ఏపీ సీఎస్‌కు లేఖ రాసింది. అటు ఏబీ వెంకటేశ్వరరావు ఈ నిర్ణయాన్ని క్యాట్‌లో సవాలు చేస్తానని ప్రకటించారు.

# 15 ఏళ్లుగా ముందుకు సాగని కరకట్ట పనులు

**శ్రీకాకుళం :**



15 ఏళ్ల క్రితం ప్రారంభమైన వంశధార, నాగావళి కరకట్టల నిర్మాణ పనులు నేటికీ ఒక కొలిక్కి రాలేదు. అధికార మార్పిడి జరుగుతున్న ప్రతి సందర్భంలోనూ నిర్మాణ సంస్థలు మారడటంతో కరకట్టల కథ మళ్లీ మొదటికే వస్తోంది. 2007లో కాంగ్రెస్ పార్టీ హయాంలో మొదలైన పనులు ఏ దశలో నిలిచిపోయాయో అదే స్థితిలో ఉన్నాయి. టిడిపి ప్రభుత్వం కొత్త నిర్మాణ సంస్థలకు పనులు అప్పగించడం, అంచనా వ్యయం పెంపు ప్రతిపాదనలకు ఆమోదం తెలపడంతోనే సరిపెట్టింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం తొలుత వరద ముప్పు తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలని ఆదేశించింది. ప్రభుత్వ సూచనలకనుగుణంగా 2021 మేలో అధికారులు ప్రతిపాదనలు పంపినా నేటికీ ఆమోదం తెలపలేదు. వేసవి నేపథ్యంలో పనులు చేపట్టేందుకు అనువైన కాలం కావడంతో ప్రభుత్వం అనుమతి కోసం అధికారులు వేచిచూస్తున్నారు. వంశధార నదిపై నిర్మించాల్సిన కరకట్టలను నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. మొదటి ప్యాకేజీ పనిని 2007 ప్రారంభంలో రూ. 44.77కోట్లతో ప్రారంభించారు. 2010 జూన్ నాటికి సంబంధిత నిర్మాణ సంస్థ ఏడు శాతం మాత్రమే పనిచేసి నిలుపుదల చేసింది. ప్యాకేజీ-2 పనులను అదే సంస్థ రూ. 27.29 కోట్లతో పనులను దక్కించుకుంది. పనులను 2007లో ప్రారంభించి, 2011 మార్చి నాటికి 5.66 శాతం పనులను పూర్తి చేసి మిగిలిన పనిని చేయలేమంటూ చేతులెత్తేసింది. ప్యాకేజీ-3 పనులను కూడా 2007 ప్రారంభంలో రూ. 49.16 కోట్లతో ప్రారంభించారు. 2010 జులై నాటికి 2.45శాతం పనులు పూర్తి చేసి, అర్ధాంతరంగా విడిచిపెట్టేసింది. మూడు ప్యాకేజీలకు ఒకే నిర్మాణ సంస్థ పని దక్కించుకోగా, ప్యాకేజీ-4 పనులను వేరే నిర్మాణ సంస్థ చేజిక్కించుకుంది. 2009లో రూ. 56.60 కోట్లకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ 21.34 శాతం పనులు పూర్తి చేసి అర్ధాంతరంగా విడిచిపెట్టేసింది. ఆయా నిర్మాణ సంస్థలు ఎంత మేర పనులు చేసి ఆపేశాయో అక్కడ నుంచి నేటి వరకు అదనంగా ఒక్క శాతం పనులు కూడా జరగలేదు. కరకట్టల నిర్మాణానికి పెద్ద ఎత్తున భూమిని సేకరించాల్సి ఉండటం, భూసేకరణకు అధికంగా నిధులు వెచ్చించాల్సి రావడంతో ప్రభుత్వం ఉన్న పళంగా కరకట్టలను ఆపేసింది. నాగావళి నదిపై నిర్మిస్తున్న కరకట్టలు కూడా అసంపూర్తిగానే ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో నిర్మిస్తున్న కరకట్టలను ప్యాకేజీగా పనులుగా చేపడుతున్నారు. హైదరాబాద్‌కు చెందిన గాయత్రి ప్రాజెక్ట్స్ సంస్థ రూ. 61.45 కోట్లకు పనులను దక్కించుకుంది. 2008లోనే పనులను ప్రారంభించింది. ఇప్పటికి కూడా పనుల్లో పెద్దగా పురోగతి కనిపించడం లేదు. జిల్లా పరిధిలో 51.88 కిలోమీటర్ల మేర వరద కట్ట నిర్మించాల్సి ఉండగా ఇప్పటివరకు 17.29 కి॥మీ పొడవు మేర మాత్రమే పని పూర్తయింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 25 శాతం కంటే తక్కువ ఖర్చు చేసి పనులను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ మే 29, 2019న ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అధికారులు ఎక్కడి పనులను అక్కడే నిలిపేశారు. వంశధార, నాగావళి నదుల వరదల నుంచి అధిగమించడానికి గతంలో కరకట్టల పనులను ప్రారంభించినా ఫలితం లేకపోయింది. 2009-10 మధ్య కాలం వరకు కాస్తాకూస్తో పనులు జరిగినా ఆ తర్వాత నుంచి ఒక్క అడుగు కూడా ముందుకు పడటం లేదు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 25శాతంలోపు ఖర్చయిన పనులను నిలిపేసి వరద ముప్పు తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలంటూ అధికారులను ఆదేశించింది. ముంపు తీవ్రత అధికంగా ప్రాంతాలను గుర్తించి అందులో ముఖ్యమైన పనులకు ప్రాధాన్యమివ్వాలన్న ప్రభుత్వ ఆదేశాలతో నాగావళి కరకట్టలకు సంబంధించి అధికారులు తొలుత ఐదు ప్రాంతాలను గుర్తించారు. వాటిలో కరకట్టల నిర్మాణానికి రూ. 119 కోట్లు అవసరం అవుతాయని అధికారులు ప్రాతిపాదించారు. అదే విధంగా వంశధారపై 22.77 కి. మీ మేర కరకట్టలను నిర్మించేందుకు రూ. 126 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. నాగవాళి, వంశధార నదులపై వరద ముంపు తీవ్రంగా ఉన్న ప్రాంతాలపై ప్రతిపాదనలు పంపి ఏడాదన్నర గడుస్తున్నా ప్రభుత్వం నేటికీ ఆమోదం తెలపలేదు.

# కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ గా వేముల కరుణాకర్ రెడ్డి

**జగిత్యాల :**

భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా నూతన పరిశోధన, విధాన విభాగం జగిత్యాల జిల్లా కన్వీనర్ గా వేముల కరుణాకర్ రెడ్డిని జిల్లా అధ్యక్షులు కోడిపేల్లి గోపాల్ రెడ్డి నియామకము చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ధర్మపురి మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన వేముల కరుణాకర్ రెడ్డి కిసాన్ మోర్చాలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న నేపథ్యంలో బిజెపి కిసాన్ మోర్చా మరింత బలోపేతానికి కృషిచేస్తారని, నూతన విధానాలను వివరిస్తూ బిజెపి బలోపేతానికి తోడ్పడుతుందని ఈ నియామకాన్ని చేపట్టడం జరిగిందని గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. తన నియామకానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి, ఎంపీ అర్వింద్, జిల్లా అధ్యక్షులు మొరపెల్లి సత్యనారాయణ రావు, రైతు నాయకుడు పన్నాల తిరుపతి రెడ్డిలకు ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి, రూరల్ అద్యక్షులు నరసింహారెడ్డి, మ్యాకల మల్లేష్ యాదవ్, కొట్టాల మోహన్ రెడ్డి, బందెల మల్లన్న, కొల నారాయణ పాల్గొన్నారు.

# కన్నా టిడిపి లో చేరితే సంపూర్ణ మద్దతు

**గుంటూరు :**

వచ్చే ఎన్నికలలో టీడీపీ - జనసేన ఏకమవుతాయని మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావు తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి కన్నా లక్ష్మీనారాయణ రాజీనామా విషయం తెలిసిందన్నారు. కన్నాతో తనకు వ్యక్తిగత శత్రుత్వం లేదని.. కన్నాను రాజశేఖర్ రెడ్డి జనార్దన్ రెడ్డి సపోర్ట్ చేశారని చెప్పుకొచ్చారు. పెదకూరపాడులో కన్నా తాను కలిసి పోటీచేసామని గుర్తుచేశారు. చేబ్రోలు హనుమయ్య కన్నాను ప్రోత్సాహించారని తెలిపారు. ఎన్నికల్లో చంద్రబాబు ఎవరికి సీటు ఇస్తే వారికి సపోర్ట్ చేస్తానని... కన్నా టీడీపీలో చేరితే తనకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. చంద్రబాబు ఆదేశిస్తే కన్నాతో కలిసి పని చేస్తామన్నారు. ఆయనకు ఉండేది ఆయనకు ఉంటుంది, తనకు ఉండేది తనకు ఉంటుందని చెప్పారు. గత ఎన్నికలలో పత్తిపాటి, జి,వి. ఆంజనేయులు, యరపతినేని లాంటి వారికి ఆర్థిక సాయం చేశామని... ఇప్పుడు వాళ్లు ఎవ్వరూ పట్టించుకోవడం లేదని విమర్శించారు. నరసరావుపేట సీటు చదలవాడ అరవింద్ బాబు తప్పకుండా నరసరావుపేట ఎమ్మెల్యే అవుతారని రాయపాటి సాంబశివరావు జోస్యం చెప్పారు.

## డివైడర్ ను ఢీకొట్టిన వ్యాను ఇద్దరు మృతి

**విజయవాడ**



కృష్ణా జిల్లా బాపులపాడు మండలం వేలేరు జాతీయ రహదారిపై డివైడర్ ను బొలెరో వ్యాన్ ఢీకొంది. వ్యాను ఏలూరు నుంచి గన్నవరం 24 మంది కూలీలతో వస్తుండగా ఘటన జరిగింది. ప్రమాదంలో కూలీల మేస్త్రి కొప్పుర ఈశ్వరరావు సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. 24 మంది కూలీలలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఏలూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కూలీ వ్యక్తి మృతి చెందాడు. మిగతా 23 మంది సురక్షితంగా బయటపడ్డారు.

## ఎంఐఎం కార్పోరేటర్ పై కేసు నమోదు

**హైదరాబాద్**

కాలపత్తర్ పోలీసు పరిధిలో గురువారం రాత్రి జరిగిన ఘటన నేపథ్యంలో రమ్మనాస్ పుర ఎంఐఎం కార్పోరేటర్ అబ్దుల్ ఖాదర్ పై కేసు నమోదు అయింది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తో పాటు 341,504,506 కింద కేసులు పోలీసులు నమోదు చేసారు కాలపత్తార్ మొచ్చి కానీలో నిన్న బీజేపీ సభ పై అయన తన అనుచరులతో కలిసి దాడి చేసిన విషయం తెలిసిందే. 'నా ఏరియాలోనే సభ పెట్టేంత ధైర్యముందారా? అంటూ అయన బీజేపీ శ్రేణులపై విరుచుకుపడ్డారు. అక్కడి కుర్చీలను చెల్లాచెదురు చేశారు. ఖాదర్ మరో నలుగురు అనుచరుల పై కేసులు నమోదు అయింది. అలాగే, దాడి చేస్తున్న వారిని వదలేసి బీజేపీ నేతలను బీ నెట్టేసిన సీఐ పై చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

## నారా లోకేష్ పాదయాత్రలో భారీగా పోలీసుల మోహరింపు

**శ్రీకాళహస్తి**

సత్యవేడు నియోజకవర్గం బైరాజు కండ్రిక నుండి ప్రారంభమైన 22 వ రోజు నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభమయింది. గురువారంతో సత్యవేడు నియోజకవర్గంలో నారా లోకేష్ పాదయాత్ర పూర్తయింది. శుక్రవారం ఉదయం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోకి అయన ప్రవేశించారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు.

## కెసిఆర్ ఎంత ఎదిగితే తెలంగాణ కు అంతలాభం

**సిద్ధిపేట**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మంత్రి హరీష్ రావు క్యాంప్ కార్యాలయంలో కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రోజా శర్మ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ కేసీఆర్ కారణజన్ముడిగా.. చిరస్మరణీయుడుగా.. ప్రజల తల రాతలు మార్చే మహానియుడుగా..మహా నాయకునిగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలి. పార్టీ కార్యకర్తలు, ఉద్యమ కారుల మధ్య నేడు జన్మదిన వేడుకలు నివహిస్తున్నమని అన్నారు. కెసిఆర్ ఈ మట్టి బిడ్డ కావడం గర్వకారణం. తెలంగాణ రాష్ట్రం సాధించిన కారణ జన్ముడు కెసిఆర్. కానే కాదు, రానే రాదు అన్న తెలంగణా రాష్ట్రాన్ని కెసిఆర్ సాధించాడు. రైతు బందు, బీమా పథకాలు దేశానికి ఆదర్శమని అన్నారు.

తెలంగాణ ప్రజలు ఆత్మ గౌరవం తో బ్రతికేలా కెసిఆర్ కృషి చేశాడు. 65వేల కోట్లు రైతు బందు కోసం బడ్జెట్ లో పెట్టాడు కెసిఆర్. అభివృద్ధి లో సంక్షేమం లో తెలంగాణ ను కెసిఆర్ ముందుచాడు. కెసిఆర్ ఎంత ఎదిగితే తెలంగాణ కు అంతలాభం. రాష్ట్ర ప్రజల పక్షాన కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలని అన్నారు.

## గరళకంఠుడి సైకత శిల్పం

**రంగంపేట**

మహాశివుడి శైకతశిల్పం ఆద్యాత్మిక పరిమళాలను వెదజల్లుతోంది. మహాశివరాత్రిని పురస్కరించుకొని ఇద్దరు సిస్టర్స్ రూపొందించిన ముక్కం టీశ్వరుడి శైకతశిల్పం శివభక్తులను విశేషంగా సన్మోహనపరుస్తోంది. మహా శివరాత్రి శుభగడియన సమీపిస్తున్న వెళ తూర్పుగోదావరి జిల్లా రంగంపేట శివాలయంలో సైకత శిల్పి దేవిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేవిన సిస్టర్స్ రూపొందించిన ఈ సైకత శిల్పం విశేషంగా ఆకట్టుకుంటోంది.క్షీరసాగర మధనంలో హలాహలాన్ని శివుడు సేవిస్తున్నట్టుగా సర్వం శివమయం అన్న నినాదంతో గరళకంఠుని సైకత శిల్పం రూపొందించి ప్రత్యేకంగా నిలిచి ఈ మహాశివరాత్రి సందర్భంగా వారి ప్రతిభను భక్తి భావంతో చాటుకు న్నారు.

## భార్యాకుమార్తెను నరిక చంపిన భర్త

**శ్రీకాకుళం**

శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస లోని చొట్టవాని పేటలో దారుణం జరిగింది. భార్య, కుమార్తె ను భర్త కత్తితో నరికేసారు. ఘటనలో కుమార్తె కొల్లి విజయ (30) మృతి చెందింది. భార్య కొల్లి సూర్యంకు (55) తీవ్రగాయాలు అ?యాయి. రక్తం మడుగులో పడి ఉన్న సూర్యం ను బంధువులు శ్రీకాకుళం లోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. భర్త కొల్లి రామారావు పరారీలో వున్నాడు.

# జయమంగళానికి ఎమ్మెల్సీ పదవి

**విజయవాడ :**

రాజకీయాల్లో ఏ పార్టీ తరపున పని చేస్తే ఆ పార్టీ తరపునే అవకాశాలు రావాలన్న నిబంధనేమీ లేదు. ఏ పార్టీపైన పోరాడారో ఆ పార్టీనే పిలిచి అవకాశం ఇచ్చే చాన్స్ ఉంది. ఇది రాజకీయాల్లో సహజమే. ఇలాంటి అవకాశం తాజాగా తెలుగుదేశం పార్టీ తరపున కైకలూరు నియోజకవర్గానికి ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న జయమంగళ వెంకట రమణకు లభించింది. ఆయన తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి వైఎస్ఆర్‌సీపీలో చేరారు. 2009లో కైకలూరు నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంకట రమణ, ప్రస్తుతం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్‌గా కొనసాగుతున్నారు. బుధవారమే టీడీపీ సభ్యత్వానికి, కైకలూరు టీడీపీ ఇంచార్జ్ పదవికి రాజీనామా చేశారు. జయమంగళ వెంకట రమణతో పాటు ము టీడీపీ రైతు విభాగం నాయకుడు సయ్యపరాజు గుర్రాజు కూడా వైఎస్ఆర్‌సీపీలో చేరారు. పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. జయ మంగళ వెంకట రమణకు.. సీఎం జగన్ ఎమ్మెల్సీ స్థానం ఆఫర్ ఇచ్చారు. ప్రస్తుతం పదమూడు ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ విడుదల అయింది. వీటిలో ఐదు స్థానాలు గ్రాడ్యుయేట్, టీచర్ నియోజకవర్గాలకు జరుగుతున్నాయి. వీటికి అభ్యర్థులను సీఎం జగన్ ఇటీవలే ఎమ్మెల్యేల సమావేశంలో ప్రకటించారు. ఇంకా స్థానిక సంస్థల కోటాలో జరగాల్సిన ఎనిమిది ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించాల్సి ఉంది. ఈ ఎనిమిదింటిలో ఒక స్థానాన్ని జయ మంగళ వెంకట రమణకు సీఎం జగన్ కేటాయించినట్లుగా తెలుస్తోంది. స్థానిక సంస్థల కోటాలో 23న నామినేషన్ వేయనున్నట్లుగా జయ మంగళ వెంకటరమణ అనుచరులు చెబుతున్నారు. అయితే ఇంత కాలం టీడీపీ కోసం పని చేసి ఇప్పుడు వైసీపీలో చేరగానే ఆయనకు ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తున్నారని.. మరి పార్టీ కోసం పని చేసిన వారికి ఎందుకు ప్రాధాన్యం ఇవ్వడం లేదన్న అసంతృప్తి ఆ పార్టీలో కనిపించే అవకాశం ఉంది. దీన్ని సర్దుబాటు చేసేందుకు వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నేతలుఆశావహులతో చర్చలు జరుపుతున్నారు. గత ఎన్నికలకు ముందు సీఎం జగన్ పలువురు పార్టీ నేతలకు ఎమ్మెల్సీ ఆఫర్లు ఇచ్చారు. టిక్కెట్లు ఇవ్వలేకపోయిన వారికి.. అలాగే ఎన్నికల సమయంలో పార్టీలో చేరిన వారికి ఈ ఆఫర్లు ఇచ్చారు. ఎస్వీ మోహన్ రెడ్డి, మర్రి రాజశేఖర్, బుట్టా రేణుక సహా ఇలాంటి నేతలు చాలా మంది తమకు అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. అయితే ఎన్ని సార్లు ఎమ్మెల్సీ స్థానాలుకు భర్తీ చేసే అవకాశం వచ్చినా.. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు అవకాశం కల్పిస్తూండటంతో వీరికి నిరాశ తప్పడం లేదు.

# కలకలం రేపుతున్న మంగళికృష్ణ పోస్టులు

**కడప :**

ముఖ్యమంత్రి సన్నిహితుడు, పులివెందులకు చెందిన మంగలి కృష్ణ, ముఖ్యమంత్రి కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం కలకలం రేపింది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చిన్ననాటి సన్నిహితుల్లో ఒకరైన దంతులూరు కృష్ణ అలియాస్ మంగలి కృష్ణ సిఎం కార్యాలయ అధికారుల్ని లక్ష్యంగా చేసుకుని ఫేస్ బుక్ పోస్టులు పెట్టడం వెనుక కారణమేమిటనే చర్చ జరుగుతోంది. మంగలి కృష్ణ అలియాస్ దంతులూరు కృష్ణ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఒకప్పటి సన్నిహితుల్లో ఒకరు. ఇప్పటికీ వారి మధ్య సాన్నిహిత్యం ఉన్నా, అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం కార్యాలయం మంగలి కృష్ణను కాస్త దూరం పెట్టింది. అధికారంలోకి వచ్చిన తర్వాత మంగలి కృష్ణను ఆంధ్రాలో అడుగు పెట్టొద్దనే స్పష్టమైన ఆంక్షలు విధించారని పార్టీ వర్గాలు చెబుతాయి. పలు కేసుల్లో అభియోగాలు ఎదుర్కొంటున్న మంగలి కృష్ణ పులివెందుల కేంద్రంగా సెటిలిమెంట్లు, దందాలు చేస్తుంటారని ప్రచారం ఉంది. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వంపై ఫ్యాక్షన్ ముద్ర పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే మంగలి కృష్ణ వంటి వారిని సిఎం కాస్త దూరం పెట్టారని చెబుతారు. ప్రభుత్వ కాంట్రాక్టులు, బిల్లుల చెల్లింపు వంటి విషయాల్లో ముఖ్యమంత్రి సమీప బంధువుల సిఫార్సుతో పనులు చేయించుకుంటారని చెబుతుంటారు. ఈ క్రమంలోనే ఏం జరిగిందో కానీ సిఎం కార్యాలయంలో పనిచేసే అధికారుల్ని లక్ష్యంగా చేసుకుని పోస్టులు పెట్టాడు. వాటిని గుర్తించిన నిఘా వర్గాలు ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో మంగలి కృష్ణతో మాట్లాడినట్లు తెలుస్తోంది. సోషల్ మీడియా పోస్టుల్ని డిలీట్ చేసిన మంగలికృష్ణ అదే సమయంలో తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని మరో పోస్టు పెట్టారు. ముఖ్యమంత్రి కార్యాలయ అధికారుల వద్ద తన మాట చెల్లుబాటు కావడం లేదనే అక్రోశంతో పోస్టులు పెట్టాడా, మరేదైనా కారణాలు ఉన్నాయా అనేది వెల్లడి కావాల్సి ఉంది. "వైఎస్ కుటుంబాన్ని దగ్గర్నుంచి చూశానని, వారి గురించి ఎవరైనా మాట్లాడితే ఎట్లుంటది అన్నీ చూశానని, తాను పెట్టిన మెసేజీ దురుసుగా ఉండొచ్చని, కానీ సిఎంఓ గురించి తాను తక్కువ మాట్లాడానని పేర్కొన్నాడు. ""ప్రతిపక్షంలో ఉంటే ఏదైనా తప్పులు జరిగితే దానిని తేల్చాల్సిన బాధ్యత తనలాంటి వాళ్లదని, అధికారంలో ఉన్నపుడు సిస్టంలో ఉన్న వాళ్లు చూడాలని, కొన్నింటికి తాను సమాధానం చెప్పలేనని, 20ఏళ్లుగా అన్ని పార్టీల సిఎంఓలను తాను చూశానని రాసుకొచ్చాడు. సీతారామ్ సర్ కోసం తాను పెట్టిన మెసేజీలను డిలీట్ చేశానని పేర్కొన్నాడు." " ఇంటెలిజెన్స్ డీజీ పిఎస్సార్ ఆంజనేయులును ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారనే ప్రచారం ఉంది. తాను పెట్టిన పోస్టులన్నింటికి కట్టుబడి ఉన్నానని, సిఎంఓలో ఉన్న ధనుంజయ్ రెడ్డికి , గత 30ఏళ్లుగా ముఖ్యమంత్రుల వద్ద ఉన్న వారికి పోల్చి చూస్తే తాను పెట్టిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. మరోవైపు మంగలి కృష్ణ సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి కార్యాలయానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టడంపై జగన్మోహన్ రెడ్డి ఎలా స్పందిస్తారనే ఆసక్తికరంగా మారింది. ఈ వ్యవహారాన్ని చూసి చూడనట్టు వదిలేస్తారా, మంగలి కృష్ణను బుజ్జగించడమో, మందలించడమో చేస్తారా అనేది కడప వైసీపీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పులివెందులలో వైఎస్ కుటుంబానికి నమ్మకంగా ఉన్న వారిలో ఒకరైన మంగలి కృష్ణ ఏమి ఆశించి ఇలా చేస్తున్నారనేది మాత్రం చర్చగా మారింది.

# రాహుల్ మరో పాదయాత్ర

**న్యూఢిల్లీ :**

'భారత్ జోడో యాత్ర'ను విజయవంతంగా పూర్తి చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరో పాదయాత్రకు సిద్ధమవుతున్నారా?? అంటే నిజమనంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం కావడం రాహుల్ గాంధీలోనూ, కాంగ్రెస్ పార్టీలోనూ జోష్ నిండింది. ఆయా ప్రాంతాల్లోని కాంగ్రెస్ నేతల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. దీంతో ఈ ఉత్సాహాన్ని మరింతగా పెంచటానికి ఈసారి రాహుల్ గాంధీ ప్రధాని మోడీ ఇలాకాల్లోంచే ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రధాని మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్ నుంచే మరో పాదయాత్రను చేపట్టనున్నట్లుగా తెలుస్తోంది. గుజరాత్ నుంచి ఈశాన్య రాష్ట్రం అసోం వరకు పాదయాత్ర చేసే అవకాశాలున్నాయని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. గాంధీల వారసుడు రాహుల్ గాంధీ తన మరో పాదయాత్రను మహాత్మా గాంధీ జన్మస్థలం నుంచే ప్రారంభించాలని ప్లాన్ చేసినట్లుగా తెలుస్తోంది. గుజరాత్ లోని మహాత్మాగాంధీ జన్మస్థలమైన పోరుబందర్ లో మొదలై అసోంలో ముగుస్తుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. జాతిపిత మహాత్మాగాంధీ జన్మస్థలం పోరుబందర్



కు ప్రాధాన్యత ఉంది. ఫిబ్రవరి (2023)లో రాయ్ పూర్ లో ఏఐసీసీ ప్లీనరీ సమావేశం జరగనుంది. రాహుల్ తాజా పాదయాత్రపై ప్లీనరీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లుగా తెలుస్తోంది. బహుశా అదే వేదికగా ప్రకటన కూడా చేస్తారని సమాచారం. ఈ పాదయాత్రకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. తేదీలు..రూట్ మ్యాప్ కసరత్తులో కాంగ్రెస్ అధిష్టానం ఉన్నట్లుగా తెలుస్తోంది. బహుశా పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగిసిన తర్వాత ప్రారంభం కావచ్చని అంచనా. అది కుదరకపోతే 2023 చివరిలో అయినా ఈ పాదయాత్ర జరుగుతుందంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు. కాగా 2022 సెప్టెంబర్ లో రాహుల్ గాంధీ తమిళనాడులోని కన్యాకుమారి నుంచి భారత్ జోడో యాత్ర పేరుతో పాదయాత్ర ప్రారంభించి కశ్మీర్ లో విజయవంతంగా ముగించారు. రెండు కేంద్ర పాలిత ప్రాంతలు..75 జిల్లాల మీదుగా 145 రోజుల పాటు 4వేల కిలోమీటర్లు ఈ భారత్ జోడో యాత్ర జరిగింది. ఈ పాదయాత్రలో కొత్త రాహుల్ గాంధీ కనిపించారు. కొత్త గెటప్ లతోనే కాకుండా ఎంతోమంది నేతలు, మేధావులు, ఎన్జీవోలను కలిసారు. ఎంతోమంది రాహుల్ తో కలిసి అడుగులు వేశారు. ఎంతోమంది మేధావులు వారి వారి అనుభవాలను రాహుల్ తో పంచుకోవటానికి రాహల్ గాంధీ గతంలో కంటే మరింత పరిణితిని పెంచుకున్న నేతగా మారారని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. రాహుల్ కు కూడా తన పాదయాత్రలో ఎన్నో నేర్చుకున్నాననని తెలిపారు

## బ్రెయిలీ లిపిలో కేసిఆర్ సంక్షిప్త జీవిత చరిత్ర

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఉద్యమకారుడు, ప్రస్తుత వికలాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి, కేసిఆర్ రి సంక్షిప్త జీవిత చరిత్రను అంధులు చదువుకునే బ్రెయిలీ లిపిలో ముద్రించారు, ఈరోజు కేసీఆర్ సంక్షిప్త జీవిత చరిత్ర బ్రెయిలీ పుస్తకాన్ని మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. కేటీఆర్ మాట్లాడుతూ ఈ ఆలోచన అత్యద్భుతమని వాసుదేవ రెడ్డి, బృందాన్ని ప్రశంసించారు. ఇక ఈ బ్రెయిలీ పుస్తకాన్ని అంధులు చదివి వినిపిస్తుండగా ఒకసారిగా అందరి మనసులు భావోద్వేగంతో నిండిపోయాయి. ఈ కార్యక్రమంలోవాసుదేవరెడ్డి తో పాటు ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, బాలమల్లు, సతీష్ రెడ్డి, కాన్సెప్ట్ డైరెక్టర్ లక్ష్మణ్ మురారి, రమేష్ మాదాసు తదితరులు పాల్గొన్నారు..

## సిమెంట్ బస్తాలకు నిప్పు పెట్టిన దుండగులు

**చంద్రగిరి**



చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం తొండవాడలో ప్రభుత్వ సిమెంట్ బస్తాలకు గుర్తు తెలియను వ్యక్తులు నిప్పు పెట్టారు. పంచాయితీ భవన సముదాయంలో ఉన్న 700 బస్తాలకు నిప్పు పెట్టారు. ఘటనలో 150 బస్తాలు ధ్వంసం అయ్యాయి. సీసీ రోడ్డు నిర్మాణం కోసం 700 బస్తాలను గ్రామ సర్పంచు గోడౌన్ ఉంచారు. గురువారం అర్ధరాత్రి దుండగులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు.

## ఎమ్మెల్యే కవిత ప్రత్యేక పూజలు

**హైదరాబాద్**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం నాడు బల్కంపేట అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఆమెకు ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. సీఎం కెసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆమె రాజశ్యామల పూజ నిర్వహించారు. అమ్మవారికి బంగారు ఆభరణాలు సమర్పించారు.

కవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి జన్మదినోత్సవ సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మలయల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నాను. బల్కంపేట అమ్మవారి ఆలయం రోజురోజు అభివృద్ధి చెందుతుంది. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని పరిశీలించిన స్పెషల్ సీఎస్ శ్రీలక్ష్మి

**విజయవాడ**

స్వరాజ్య మైదానంలో జరుగు తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను మున్సిపల్ శాఖ స్పెషల్ సీఎస్.వై.శ్రీ లక్ష్మి శుక్రవారం పరిశీలించారు. తరువాత ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ భాగాలన్నీ సిద్ధం అయ్యాయి. ఈ విగ్రహం మొత్తం 13 భాగాలుగా తయారు చేసాం. అన్ని భాగాలు కలిపి చాలా జాగ్రత్తగా విగ్రహ నిర్మాణం చేయవలసి ఉంది. ఈ కారిడార్ మొత్తంలో గ్రానైట్ ఫుట్ ఫాత్, ల్యాండ్ స్కెఫ్,కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి కావలసి ఉంది. అనుకున్న సమయానికి అంబేద్కర్ స్మృతివనం, విగ్రహం పూర్తి చేయాలనే లక్ష్యం తో పని చేస్తున్నామని అన్నారు.

## జగన్ దళిత ద్రోహి

**కాకినాడ :**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దళిత నేతగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్న మహాసేన రాజేశ్ తెలుగుదేశం పార్టీలో చేరారు. తన పర్యటనలో భాగంగా సామర్లకోటలోని దళిత సామాజికవర్గంతో చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మహాసేన రాజేశ్ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు రాజేశ్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు చంద్రబాబు. అయితే గత కొంతకాలంగా మహాసేన రాజేశ్ ఆంధ్రప్రదేశ్‌లోని అధికార పార్టీ అయిన వైసీపీ ప్రభుత్వ విధానాలను సోషల్ మీడియా వేదికగా విమర్శిస్తుండడం తెలిసిందే. ఈ క్రమంలోనే నేడు టీడీపీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చీకటి వచ్చిన తర్వాతే వెలుగు విలువ తెలుస్తుందని, జగన్ అస్తవ్యస్త పాలన చూశాక చంద్రబాబు పాలన ఎంత గొప్పదో అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. జగన్ 2019 ఎన్నికలకు ముందు చంద్రబాబును దళితద్రోహిగా పేర్కొన్నారని, తాము కూడా జగన్ మాటలు నిజమే అని భావించామని, కానీచాలా కొద్ది కాలంలోనే నిజమైన దళిత ద్రోహి ఎవరో గుర్తించామని మహాసేన రాజేశ్ పేర్కొన్నారు. జగన్ మాటలు నమ్మి చంద్రబాబును అపార్థం చేసుకున్నామని విచారం వ్యక్తం చేశారు. ఎస్సీలకు 27 పథకాలు అమలు చేసిన వ్యక్తి చంద్రబాబు అని, దళితులు ఆత్మాభిమానంతో బతికేలా చేసేందుకు ఎన్నో చర్యలు చేపట్టారని కొనియాడారు రాజేశ్. అయితే జగన్ రాగానే ఆ పథకాలను రద్దు చేశారని ఆయన ఆరోపించారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# తీవ్ర ఇబ్బందులు పడుతున్న భోగాపురం నిర్వాసితులు

**విజయనగరం:**

ప్రభుత్వ నిర్వాకంతో భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్వాసితులు చెల్లాచెదురవుతున్నారు. ఎక్కడ తలదాచుకోవాలో ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక సతమతమవుతున్నారు. ఇటువంటి తరుణంలో కొంతగడువు ఇవ్వాల్సిన అధికార యంత్రాంగం ఇళ్లు ఖాళీ చేయకపోతే తామే కూల్చేస్తామంటూ బెదిరిస్తూ పోలీసులను మోహరింపజేయడంతో బాధితులంతా బిక్కుబిక్కుమంటూ మూటాముల్లె సర్దుకుంటున్నారు. తమపై ప్రభుత్వం నుంచి తీవ్ర ఒత్తిడి ఉందని, ఇటువంటి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే ప్రశ్నేలేదని అధికారులు చెప్తున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు కోసం సుమారు 2,700 ఎకరాలు భూమిని సేకరించిన విషయం విదితమే. ఇందులో భాగంగా మరడపాలెం, బొల్లెంకులపాలెం, ముడసర్లపాలెం, రెల్లిపేట గ్రామాలు పూర్తిగా ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తం 367 నిర్వాసిత కుటుంబాలను అధికారులు గుర్తించారు. గూడెపువలస, లింగాల వలస రెవెన్యూ పరిధిలో స్థలాలు కేటాయించింది. భూములు, ఇళ్లు, చెట్లకు నష్టపరిహారంతోపాటు ప్రతి కుటుంబానికీ ఐదు సెంట్ల స్థలం, 9.50 లక్షల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కల్పిస్తామని 2015లో అప్పటి ప్రభుత్వం తెలిపింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కల్పనకు అదుగో ఇదిగో అంటూ నెట్టుకొస్తూ 2021లో మంజూరు చేసింది. తొలుత ఒప్పందం కుదిరిన సమయంలో ఆయా గ్రామాల్లో చాలామంది ఉపాధి కోసం వలస వెళ్లడంతో నాయకులుగానీ, అధికారులుగానీ వారిని గుర్తించలేదు. దీంతో, మరడపాలేనికి చెందిన నీలాపు నర్సయ్యమ్మ, నీలాపు అప్పయ్యమ్మ, నీలాపు అప్పన్న, నీలాపు సునీత, నీలాపు చిన అప్పయ్యమ్మలతోపాటు సుమారు 34 మంది పునరావాసానికి నోచుకోలేదు. మిగిలిన మూడు గ్రామాల్లో కూడా ఇటువంటి వారు మరికొందరు ఉన్నారు. వీరంతా తమకు స్థలాలు కేటాయించాలని చాలాకాలంగా అడుగుతున్నా అధికారులు పట్టించుకోలేదు. తాజాగా బలవంతంగా ఖాళీ చేయించేందుకు వచ్చిన అధికారులను నిలదీయడంతో ఆర్ అండ్ ఆర్ చట్టంతో సంబంధం లేకుండా 1.5 సెంట్ల చొప్పున స్థలాలు ఇస్తామని అధికారులు చెబుతున్నారు. తమకు కూడా అందరితోపాటు ఐదు సెంట్ల స్థలాలు ఇవ్వాలని వారు కోరుతున్నారు. భూములు తీసుకోవడానికి మాత్రం స్థానికులమనే ధ్రువీకరణ పత్రాలు అడగలేదని, అందరితోపాటు స్థలాలు, ఇళ్ల కట్టుకోవడానికి డబ్బులు అడిగితే స్థానికతతో కూడిన ఆధార్ కార్డులు చూపించమం టున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ కార్డుల్లో స్థానిక చిరునామాలు లేకపోవడం వల్ల ప్యాకేజీ వర్తింప జేయలేమని అధికారులు ఖరాఖండిగా చెబుతున్నారు. మరడపాలెంలో రేషన్, ఆధార్ కార్డులు ఉన్నా కొంతమందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింప జేయలేదు. ఇదే గ్రామానికి చెందిన కొండపు రమేష్ చదువు కోసం తల్లిదండ్రులు వేరొక ఊరు వెళ్లారు. గ్రామంలో సొంత ఇల్లు, పొలం కూడా ఉంది. వాటికి ప్రభుత్వం నష్టపరిహారం కూడా ఇచ్చింది. జాబితా తయారీ సమయంలో గ్రామంలో లేరన్న నెపంతో ఆర్అండ్ఆర్ వర్తింపజేయలేదు. కొండపు కొండమ్మ, బైరెడ్డి అసిరమ్మ, బూస నరసమ్మ సహా ఈ గ్రామంలో 11 కుటుంబాలు ఇదే సమస్యతో సతమత మవుతున్నాయి. ఆర్ అండ్ ఆర్ చట్టం ప్రకారం గ్రామాలు ఖాళీ చేయించిన నాటికి 18 ఏళ్లు దాటిన వారికి కూడా ఐదు సెంట్ల ఇంటి స్థలం, నిర్మాణానికి రూ.9.50 లక్షల చొప్పున ఇస్తామని 2015లో ప్రభుత్వ యంత్రాంగం హామీ ఇచ్చింది. ఆచరణలో అప్పట్లో గుర్తించిన 18 ఏళ్లు పైబడిన యువతకు మాత్రమే ప్యాకేజీ అమలు చేసింది. దీంతో, ఒక్క మరడపాలెంలోనే సుమారు 20 మంది యువతీ, యువకులు ఆర్అండ్ఆర్‌కు నోచుకోలేదు. తనకు 2015 నాటికే 18 ఏళ్లు దాటాయని, ప్యాకేజీ గురించి అడిగితే అధికారులు స్పందించడం లేదని మరడపాలేనికి చెందిన కొండపు నర్సింగరావు 'ప్రజాశక్తి' ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. కొండపు రమణ సహా 18 ఏళ్ల నిండిన చాలామంది యువతీ, యువకులు గ్రామంలో ఉన్నారుఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పొందినవారూ అనేక సమస్యలతో సతమత మవుతున్నారు. ఒప్పందం కుదిరిన ఆరేళ్ల తరువాత అంటే 2021లో ప్రభుత్వం డబ్బులు విడుదల చేసింది. ఈలోపు నిర్మాణ సామగ్రి ధరలు పెరిగి పోవడంతో ఇంటి నిర్మాణ వ్యయం పెరిగింది. దీంతో, వివిధ స్థాయిల్లో నిర్మాణాలు నిలిచిపోయాయి. లింగాల వలస పునరావాస కాలనీలో మరడపాలేనికి చెందిన 70 ఇళ్ల నిర్మాణాన్ని స్థానిక వైసిపి నాయకుడు కాంట్రాక్టు తీసుకున్నారు. తొలుత కుదిరిన ఒప్పందం ప్రకారం డబ్బులు ఇవ్వలేదనే పేరుతో నిర్మాణాలను మధ్యలో ఆయన విడిచిపెట్టారు. దీంతో, వీరంతా ఉన్న పళంగా ఆయా ఇళ్లల్లోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిక

**ఇబ్రహీంపట్నం**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం బి ఆర్ ఎస్ పార్టీ నేతలు బోసుపల్లి వీరేష్, మంకాల దాసు సుమారు 500 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరికపై ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ కు పూలమాల సమర్పించి రంగారెడ్డి క్యాంప్ ఆఫీస్ వద్ద కు బయలుదేరారు. బి ఆర్ ఎస్ పార్టీ. నాయకులు పార్టీ మారడంపై దాసు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పించకపోవడం ఎలాంటి పదవులు ఇవ్వకపోవడం వల్లనే మనస్థాపానికి గురై కాంగ్రెస్ పార్టీలోకి చేరానన్న అన్నారు. సొమ్ము ఒకరిది సోకు మరొకరిది అన్నట్టుగా తండ్రీ కొడుకుల మధ్య కార్యకర్తలు నాయకులు బలైపోతున్నారని అన్నారు. అలాంటి వారికి వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదాన్ని హెచ్చరించారు. తెలంగాణ ఏర్పాటు దశలో పోరాటాలు చేసి ఎన్నో కేసులు బనాయించిన వాటిని తట్టుకొని తెలంగాణ సాధించిన ఘనత తెలంగాణ ఉద్యమకారుల లో నేను ఒకరిని నాకంటూ బి ఆర్ఎస్ పార్టీ లో గౌరవం లేకపోగా అడుగడుగునా ఇబ్బందులు గురిచేసిన స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నాకు ఎలాంటి అవకాశాలు ఇవ్వకపోగా పోరాడి సాధించుకున్న తెలంగాణలో గౌరవం కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు భవిష్యత్తులో ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఎన్నికల్లో మల్ రెడ్డి రంగారెడ్డి ని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గిరిజన దంపతులకు సీఎం జగన్ క్షమాపణలు చెప్పాలి

**అమరావతి:**

వైసీపీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ విమర్శలు గుప్పించారు. చనిపోయిన బిడ్డను తరలించేందుకు అంబులెన్స్ అడిగితే ఇవ్వని పాషాణ ప్రభుత్వమని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ఆస్పత్రులను మెరుగుపరచని వైసీపీ పెద్దలు, విశాఖను రాజధానిగా అభివృద్ధి చేసేస్తారట అని పవన్ విమర్శించారు. బిడ్డ మృతదేహంతో 120 కిలోమీటర్ల దూరం మోటార్ సైకిల్‌పై వెళ్లిన ఆ గిరిజన దంపతులకు సీఎం జగన్ క్షమాపణలు చెప్పాలని పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. కేజీహెచ్‌లో గిరిజనులకు సాయపడేందుకు ఎస్టీ సెల్ ఉన్నా, ఆసుపత్రిలో ఉన్నతాధికారులు ఉన్నా పట్టించుకోకపోవడం అమానవీయమని పవన్ అన్నారు. ఆస్పత్రుల నిర్వహణ, ప్రజారోగ్యంపై పాలకులు ఎంత శ్రద్ధ చూపుతున్నారో అర్థం చేసుకోవచ్చని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. ఈ తరహా ఘటన మన రాష్ట్రంలో మొదటిది కాదని, కొద్ది నెలల కిందటే తిరుపతి రుయా ఆసుపత్రి నుంచి బిడ్డ మృతదేహాన్ని తరలించేందుకు ఓ తండ్రిపడ్డ ఆవేదనను రాష్ట్ర ప్రజలు మరచిపోలేదన్నారు. మచిలీపట్నం సముద్ర తీరంలో ఓ బాలుడు చనిపోతే ఆ బిడ్డ మృతదేహాన్ని బంధువులు బైక్ మీద తీసుకువెళ్లారని, ఆసుపత్రుల్లో ఉన్న మహాప్రస్థానం వాహనాల పథకం ఏమైంది? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. మహాప్రస్థానం వాహనాలే కాదు, అంబులెన్సుల నిర్వహణ కూడా సక్రమంగా ఉండటం లేదని, బెంజి సర్కిల్లో అంబులెన్సులు నిలబెట్టి డ్రోన్ విజువల్స్ తీసి జెండా ఊపితే ప్రయోజనం ఉండదని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖకు రూ.14 వేల కోట్ల బడ్జెట్ ఇచ్చామని చెబితే సరిపోదని, ప్రజలకు సేవలు అందాలన్నారు. ఆసుపత్రుల్లో కనీస సదుపాయాలు కల్పించలేని పాలకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకొనేందుకే విశాఖలో రాజధాని అభివృద్ధి చేస్తామని చెబుతున్నారని, అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని పవన్ కల్యాణ్ మండిపడ్డారు.

# చంద్రబాబు పర్యటనలకు పోలీసులు అడుగడుగునా అడ్డంకులు

**కాకినాడ :**

తూర్పుగోదావరి జిల్లాలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. చంద్రబాబు అనపర్తి సభ కు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ మేరకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈరోజు చంద్రబాబు అనపర్తి పర్యటనకు కలెక్టర్ ఎస్పీ నిన్ననే అనుమతి ఇచ్చారు. అయితే సభకు అనుమతి రద్దు చేస్తున్నట్లు ఈరోజు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులపై టీడీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే చంద్రబాబు పర్యటనలకు పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూనే ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో టీడీపీ అధినేత పర్యటనను అడ్డుకునేందుకు ఎక్కడా లేని ఆంక్షలు విధిస్తున్నారు. గత రెండు రోజులుగా జిల్లాలో చంద్రబాబు పర్యటిస్తున్నారు. ఈ



క్రమంలో పెద్దఎత్తున ప్రజలు చంద్రబాబు పర్యటనలో పాల్గొంటున్నారు. చంద్రబాబుకు ఎక్కడికక్కడ హారతులు పడుతున్నారు. తమ సమస్యలను టీడీపీ అధినేతకు చెప్పుకొం టున్నారు. రెండు రోజులుగా విజయవంతంగా పర్యటిస్తున్న చంద్రబాబు ఈరోజు సామర్లకోట నుంచి బయలుదేరి అనపర్తిలో భారీ బహిరంగ సభ నిర్వహించాల్సి ఉంది. ఈ తరుణంలో రాజమహేంద్రవరం పోలీసులు తాజాగా నోటీసులు జారీ చేశారు.

# పురుషులకు గర్భ నిరోధక మాత్రలు..?

**న్యూఢిల్లీ :**

ఇది వైద్య పరిశోధనలో మరో ముందడగు అని కచ్చితంగా చెప్పొచ్చు. ఇప్పటివరకు ఆడవాళ్లకు మాత్రమే గర్భ నిరోధక మాత్రలు అందుబాటులో ఉన్నాయి. అతి త్వరలోనే మగాళ్లకు కూడా సంతాన నిరోధక మాత్రలు అందుబాటులోకి రాబోతున్నాయి. ఇప్పటికే ప్రీ క్లినికల్ ట్రయల్స్ కూడా సక్సెస్ అయ్యాయి. అంతా అనుకున్నట్లు జరిగితే మరికొన్ని నెలల్లోనే మార్కెట్ లో మగాళ్లకు కూడా ఓ మాత్ర దొరుకుతుంది. అవాంఛిత ప్రెగ్నెన్సీని అడ్డుకోవడం కోసం ఆడవాళ్లు గర్భ నిరోధక మాత్రలు వాడుతుంటారు. ఇవి వారు గర్భం దాల్చకుండా అండాల తయారీని అడ్డుకుంటాయి. మరి, మగవాళ్ల.. ఇదే ప్రశ్న కొన్నేళ్లుగా తలెత్తుతోంది. గర్భాన్ని నిరోధించేందుకు ఆడవాళ్లకు మాత్రలు ఎందుకు అందుబాటులో ఉన్నాయి. మగవాళ్ల కోసం ట్యాబ్లెట్స్ ఎప్పుడొస్తాయి? అనే చర్చ జోరుగా సాగుతోంది. దీనికి సంబంధించి కొన్నేళ్లుగా పరిశోధనలు కూడా జరుగుతున్నాయి. ఇప్పుడిదే విషయంలో ఓ అడుగు ముందుకు పడిందని చెప్పొచ్చు. ఎప్పటి నుంచో ఈ ప్రపంచం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న మగవాళ్ల సంతాన నిరోధక మాత్రకు సంబంధించి ప్రీ-క్లినికల్ ట్రయల్స్ సక్సెస్ అయ్యాయి. వీల్ కార్నెల్ మెడిసిన్ పరిశోధకులు డెవలప్ చేసిన గర్భ నిరోధక మందు తాత్కాలికంగా స్పెర్మ్ ని దాన్ని ట్రాక్ లో నిలిపి వేస్తుందని, సంతానాన్ని నిలువరించే క్రమంలో వాళ్లు చేసిన ప్రీ క్లినికల్ టెస్ట్ లో ఈ విషయం తేలింది. దాంతో ఆన్ డిమాండ్ పురుషుల సంతాన నిరోధక మాత్ర సాధ్యమేనని నిరూపించింది. అవాంఛిత గర్భాలను నిరోధించడంలో ఇదే గేమ్ చేంజర్




కావొచ్చనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. "గర్భనిరోధం కోసం మహిళలు వాడే పిల్స్ వంటివే పురుషులకు కూడా అందుబాటులోకి రానున్నాయి. సాల్యుబుల్ అడెనీలిల్ సైక్లాస్(బంఅ) అనే ఎంజైమ్ ను ఈ డ్రగ్ తాత్కాలికంగా కట్టడి చేయడం ద్వారా వీర్యం అండాన్ని చేరుకోదు. ఇవి మహిళల బర్త్ కంట్రోల్ పిల్స్ కన్నా ప్రభావితమైనవి. సెక్స్ కు గంట ముందు మగవారు వీటిని వేసుకుంటే 24 గంటల పాటు ప్రభావం చూపిస్తుంది" అని శాస్త్రవేత్తలు తెలిపారుపిల్లలను కనడం వాయిదా, సురక్షిత శృంగారం కోసం దాదాపు 2వేల ఏళ్లుగా పురుషుల్లో సంతాన నిరోధకానికి కండోమ్ లు, వేసెక్టమీ లు మాత్రమే ఆప్షన్లుగా ఉన్నాయి. ఆ తర్వాత చాలా సంవత్సరాలకు ఆడవాళ్లకు గర్భనిరోధక మాత్రలు అందుబాటులోకి వచ్చాయి. అయితే, సంతానాన్ని నిరోధించే మాత్రలు పురుషులకు దశాబ్దాలు గడుస్తున్నా అందుబాటులోకి రావడం లేదు. మగవాళ్లలో గర్భ నిరోధాలకు సంబంధించిన పరిశోధనలన్నీ నోటి మాటల దగ్గరే ఆగిపోయాయి. ఎందుకంటే పురుషుల్లో సంతాన నిరోధకాలు వారి శరీరంపై దుష్ఫలితాలు చూపిస్తాయనే వాదన ఉండేది. పైగా, మహిళలు గర్భం దాల్చడం వల్లే కలిగే నష్టాలను పురుషులు ఎదుర్కోలేరు కాబట్టి దాని గురించి ఇన్నేళ్లు పెద్ద చర్చ జరగలేదని పరిశోధకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆ దిశగా చురుగ్గా ప్రయోగాలు జరుగుతున్నాయి. తాజాగా వైద్య నిపుణులు జరిపిన ప్రీ-క్లినికల్ టెస్ట్ లో జన్యుపరంగా ఇంజినీరింగ్ చేయబడిన ఎలుకపై ఆ మందును ప్రయోగించి చూశారు. దానిపై ఆ మందు ప్రభావం చూపింది. ఎలుక స్పెర్మ్ ముందుకు కదలకపోవడాన్ని గమనించారు. కొత్తగా తయారు చేసిన ఇన్ హిబిటర్ 30 నిమిషాల నుంచి గంటలోపే పని చేస్తుంది. ఆ తర్వాత గర్భాన్ని నిరోధించేందుకు వీలుగా స్పెర్మ్ కౌంట్ తగ్గించడానికి, మహిళ అండంలోని గుడ్లు ఫర్టిలైజ్ కాకుండా చేయడానికి వారాల సమయం పడుతుందని చెబుతున్నారు. తదుపరి దశ ప్రయోగాల కోసం వేరే ప్రీ క్లినికల్ పద్ధతుల్లో మరోసారి ప్రయోగం చేసి చూడనున్నారు. ఈ ప్రయోగాలు ఆరోగ్యకరమైన పురుషుల్లో శుక్రకణాల చలనాన్ని నిరోధించేందుకు వీలుగా క్లినికల్ ట్రయల్స్ కి పునాది వేయనున్నాయి. పురుషుల్లో సంతాన నిరోధానికి సంబంధించిన డ్రగ్ కనుక పూర్తి స్థాయిలో డెవలప్ అయ్యి క్లినికల్ ట్రయల్స్ సక్సెస్ అయితే వైద్య రంగంలో అదో గొప్ప మలుపుగా చెప్పొచ్చు. అప్పుడు మనకు అందుబాటులో ఉండే ఫార్మసీలోనే మగవాళ్ల మాత్ర అని అడిగి మరీ తెచ్చుకుని వేసుకునే రోజులు వచ్చేస్తాయి. మహిళల్లో అండాల తయారీని గర్భ నిరోధక మాత్రలు ఏ విధంగా అయితే అడ్డుకుంటాయో అలాగే పురుషుల సంతాన నిరోధక మాత్రలు కూడా వీర్యకణాల వేగాన్ని అడ్డుకుని, సంతానం కలగకుండా చూస్తాయి. ఈ మాత్రలతో పురుషుల్లో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ తలెత్తకుండా పక్కాగా తయారు చేయాలని చూస్తున్నారు శాస్త్రవేత్తలు.

# పదవుల్లో ఉన్నామని అహంకారం వద్దు

**గుంటూరు :**


పదవుల్లో ఉన్నామని అహంకారంతో ఉంటే.. ఎన్నికల్లో ప్రజలు సాగనంపడం ఖాయం అని హెచ్చరించారు జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్.. జనసేన కార్యాలయంలో సత్తెనపల్లి గంగమ్మకు ఆర్థిక సాయం అందించిన నాదెండ్ల మనోహర్.. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబుపై ధ్వజమెత్తారు.. రూ. 5 లక్షల నష్టపరిహారం చెక్ ఇవ్వకుండా మంత్రి అంబటి అడ్డుకున్నారని గతంలో ఆరోపణలు వచ్చాయి.. ఇప్పటికీ నష్టపరిహరం ఇవ్వలేదంటూ విమర్శించారు.. దీంతో, బాధితురాలు గంగమ్మకు జనసేన తరపున ఆర్థిక సాయం చేస్తున్నామని వెల్లడించారు.. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా దారుణాలు, దాడులు పెరిగాయని విమర్శించారు. జనసేన ఏ కార్యక్రమం చేపట్టినా ఆటంకాలు కలిగిస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాల నుంచి పార్టీ సభల వరకూ ఆంక్షలే అని మండిపడ్డారు. గంగమ్మ కుమారుడు సెప్టిక్ ట్యాంకులో పడి ప్రాణాలు కోల్పోయాడు.. మంత్రి అంబటి రాంబాబు బయటకు రాకుండా పంచాయతి చేశారని.. సీఎం సహాయ నిధి నుంచి సాయం అందిస్తామని వివాదం కాకుండా జాగ్రత్త పడ్డారని విమర్శించారు నాదెండ్ల మనోహర్.. రూ. 5 లక్షలు మంజూరైతే.. అందులో సగం తమకు ఇవ్వాలని అంబటి హెచ్చరించాడని ఆరోపించారు.. దీంతో మమ్మల్ని కలిసి అంబటి బెదిరింపులను ధైర్యంగా చెప్పారు. ఆ సభలో మా అధినేత వైసీపీ దాష్టికాలను ప్రశ్నించారు. అంబటి రాంబాబు అవినీతిని నిలదీశారు.. నా తప్పును నిరూపించండని అంబటి రాంబాబు సవాల్ ను జనసేన స్వీకరించిందన్నారు.. బాధితురాలు గంగమ్మకు అండగా నిలబడి అంబటి అవినీతిని బయట పెట్టామని ప్రకటించారు. ఎన్ని బెదిరింపులు వచ్చినా గంగమ్మ ధైర్యంగా నిలబడ్డారు.. ఒక ఎమ్మెల్యే అయి ఉండి ఒక పేద మహిళను ఇబ్బందులు పెట్టారని ఫైర్ అయ్యారు. చివరికి రూ. 5 లక్షల చెక్ ఆమెకు ఇవ్వకుండా వెనక్కి పంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సత్తెనపల్లి ప్రజల ఓట్లతో గెలిచి ఆ ప్రజల పైనే ప్రతీకారమా..? మీ కక్షలతో పేదల జీవితాలతో ఆడుకుంటారా..? చెక్ కనిపించడం లేదని అధికారులు కూడా డ్రామాలు ఆడతారా? చేతికి వచ్చిన కొడుకు చనిపోతే ఆ తల్లి మీద కనీస జాలి లేదా..? అంటూ ప్రశ్నల వర్షం



కురిపించారు. పదవుల్లో ఉన్నామని అహంకారంతో ఉంటే.. సాగనంపడం ఖాయమని హెచ్చరించిన ఆయన.. ఎన్ని ప్రయత్నాలు చేసినా అంబటి రాంబాబు అధికారం అండతో డబ్బులు రాకుండా చేశారని.. అక్క, చెల్లెళ్లు అని చెప్పే సీఎం జగన్‌కి చిత్తశుద్ధి ఉంటే అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ తల్లికి జరిగిన అన్యాయంపై జనసేన మానవత్వంతో స్పందించింది. మా వంతుగా నాలుగు లక్షల రూపాయలు గంగమ్మకు అంద చేశాం. సవాల్ చేసిన అంబటి రాంబాబు రాజీనామా చేసి మాట మీద నిలబడాలంటూ తాజాగా సవాల్ విసిరారు జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్.

# వచ్చే ఏడాదికి 100 పోర్టులు సిద్ధం

**న్యూఢిల్లీ :**



వచ్చే ఏడాది నాటికి మన దేశంలో వంద విమానాశ్రయాలు డెవలప్ కానున్నాయి. ఇందులో భాగంగా.. ఇప్పటికే ఉన్న ఎయిర్ పోర్టులను ఉన్నతీకరించటం మరియు ఆధునికీకరించటం జరుగు తుంది. ఉదే దేశ్ కా ఆమ్ నాగ్రిక్.. అంటే.. ఉడాన్ అనే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్కీమ్ కింద ఈ పనులు చేపడతారు. ఈ ప్రాంతీయ అనుసంధాన పథకం కింద ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు ఇతర ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లు వీటిని పూర్తి చేస్తారు. భూమి అందుబాటులో ఉండటం, వాణిజ్యపరమైన సాధ్యాసాధ్యాలు, సామాజిక-ఆర్థిక అంశాలు, ప్రయాణికుల రద్దీ, విమానయాన సంస్థల ఆస్తకి తదితర అంశాలను ఈ మేరకు పరిగణనలోకి తీసుకోనున్నారు. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు ఇతర ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లు 2025 నాటికి 98 వేల కోట్ల రూపాయల ఖర్చుతో వివిధ ప్రాజెక్టులను అమలుచేయనున్నారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు మరియు కొత్త టెర్మినల్స్ నిర్మాణం, విస్తరణ, ఇప్పటికే ఉన్న టెర్మినల్స్ ఆధునికీకరణ, రన్‌వేల బలోపేతం తదితర కార్యకలాపాలు నిర్వహించనున్నారు. ఈ 98 వేల కోట్ల రూపాయల్లో పాతిక వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇవ్వనుంది. మిగతా డబ్బును ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లు, డెవలపర్లు సమకూరుస్తారు. కొత్తగా నిర్మించనున్న ఎయిర్‌పోర్టుల లిస్టులో ఏపీలోని భోగాపురం ఉంది. ఉన్నతీకరణ మరియు ఆధునికీకరణ చేపట్టనున్న విమానాశ్రయాల జాబితాలో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చోటు లభించింది. ఈ వివరాలను పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి వీకే సింగ్ రాజ్యసభ్యలో లిఖితపూర్వకంగా వెల్లడించారు.

## ఎమ్మెల్యేకు తప్పిన ప్రమాదం

**హైదరాబాద్ :**

అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు ప్రమాదం తప్పింది. సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో ఈ అపశృతి చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. అంబర్ పేట్ నియోజకవర్గం లో శుక్రవారం సీఎం జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రమంలో కాచిగూడ కార్పొరేటర్ ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు కార్యకర్తలు బాణాసంచా కాల్చుతూ.. గ్యాస్ బెలున్లు గాలిలో వదిలే సమయంలో కార్యకర్తలు టపాకాయలు కాల్చడంతో నిప్పు రవ్వలు చెలరేగి బెలున్ల పై పడి ఒక్క సారిగా బెలూన్లు పెలిపోయాయి. వీటి నుంచి వెలువడ్డ నిప్పురవ్వలు గ్యాస్ బెలూన్‌లపై పడటంతో అవి పేలిపోయాయి. దీంతో మంటలు రావటంతో భయాందోళనకు గురైన ఎమ్మెల్యే, కార్యకర్తలు అక్కడనుంచి పరుగులు తీసారు. పరిగెత్తే క్రమంలో ఎమ్మెల్యే సహా కార్యకర్తలకు కిందకు పడిపోయారు. దీంతో స్వల్ప గాయాలయ్యాయి.

## పెద్దాపురం టీడీపీ అభ్యర్థి చినరాజప్పే

**పెద్దాపురం**

పెద్దాపురం నియోజక వర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ను ముచ్చటుగా మూడో సారి పెద్దాపురం నియోజక వర్గం ప్రజలు గెలుపించుకునే బాధ్యత ఎంతైనా ఉందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.పెద్దాపురం పట్టణంలో జరిగిన భారీ బహిరంగ సభ లో పెద్దాపురం టీడీపీ అభ్యర్థిగా నిమ్మకాయల చినరాజప్ప ను నారా చంద్రబాబు నాయుడు అశేష జనవాహిని మధ్య ప్రకటించారు.ముఖ్యంగా పెద్దాపురం నియోజక వర్గం ఎంతోమంది టీడీపీ శ్రేణులు పార్టీ కోసం కష్టపడ్డారని , వారిని పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని,వారి సేవలకు అనుగుణంగా భాద్యతలు అప్పగిస్తామన్నారు.పార్టీ క్యాడర్ కూడా నిమ్మకాయల చినరాజప్ప విజయానికి కృషి చేయాలని కోరారు

## పేలుళ్ల కేసులో మరోకరు అరెస్టు

**హైదరాబాద్**

హైదరాబాద్ పేలుళ్ల కుట్రకేసు కొత్త మలుపు తిరిగింది. ఉగ్రవాదులకు ఆర్థిక సహాయం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసారు. పాతబస్తీకి చెందిన అబ్దుల్ కలీమ్ అరెస్టు చేసి రిమాండ్ పంపారు. హైదరాబాదులో నర మేధం సృష్టించేందుకు ముగ్గురు ఉగ్రవాదులు కుట్ర పన్నిన కేసు తెలిసిందే. ఈ కేసులో జాహీద్ తో పాటు ముగ్గురిని పోలీసులు గతంలోనే అరెస్ట్ చేసారు. తాజాగా జాహీద్ కు ఆర్థిక సాయం చేసిన అబ్దుల్ కలీమ్ ను పోలీసులు అరెస్టు చేసారు. జాహీద్ కు కలీం 40 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసినట్లు గుర్తించారు.

కలీం ఇచ్చిన 40 లక్షల రూపాయల తో జాహీద్ కార్లు బైకులు కొనుగోలు చేసాడు. విదేశాలను వచ్చిన హ్యాండ్ గ్రానైట్లతో పేలుళ్లకు కుట్ర పన్నారు. కార్లు బైకులులో హ్యాండ్ గ్రానైట్ల పెట్టి పేల్చడానికి కుట్ర చేసారు. దసరా ఉత్సవాలతో పాటు హైదరాబాదులో జరిగే ఉత్సవాల్లో పేలుడు కు కుట్ర చేసారు. సమయానికి గుర్తించిన పోలీసులు కుట్రను భగ్నం చేసారు.

## వనపర్తిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**వనపర్తి**

వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండలం ఊరంచుతాండ సమిపంలో గుట్టల ప్రాంతంలోకేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎల్ఐ కాల్వకు అనుసంధానంగా ఏర్పాటు చేసిన కెనాల్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంబించారు.

## ఆచంటీశ్వర ఆలయంలో శివరాత్రి వేడుకలు

**ఆచంట**

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆచంటీశ్వర స్వామి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్తాబయింది. విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాదాయశాఖ ఈఓ రాము తెలిపారు. భక్తులు ఎక్కువసంఖ్యలో దర్శించుకునే శివాలయంలో దాదాపు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ శివరాత్రి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని, ప్రత్యక అభిషేకాలు నిర్వహించుకునేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయం వద్ద ప్రత్యేక దర్శనం, ప్రసాద వితరణ,ప్రవేశమార్గాలు, వృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయాల వద్ద మంచినీటి సౌకర్యం, తాత్కాలిక టెంట్లు ఏర్పాటుచేయటం జరుగుతుందన్నారు.. వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం .. రథోత్సవానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా .. పోలీస్ బందోబస్తు, రెవెన్యూ,మెడికల్ వారి సహకారంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు..

వాహనాల పార్కింగ్కు ప్రత్యేక స్థలాలు కేటాయించి ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అదనపు సిబ్బందిని కూడా ప్రతి ఆలయం వద్ద ఏర్పాటుచేస్తున్నామని, శివరాత్రి సందర్భంగా ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. కావున స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు

# సైకోలుగా మారిన టీడీపీ నేతలు

**గూడూరు**

స్థానికేతరుడిని అని నన్ను అంటున్నారే గూడూరు పట్టణంలో పుట్టి పెరిగి స్థానికులై ఉండి గత టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉండి పట్టణంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని టిడిపి నాయకులకు గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ సవాల్ విసిరారు గూడూరు పట్టణంలో ఎమ్మెల్యే తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు

ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అలాగే గూడూరు నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని గతంలో కూరగాయల మార్కెట్, రైతు బజార్, రాజా వీధి రోడ్డు, టవర్ క్లాక్ ,అర్బన్ హెల్త్ ,సెంటర్ అధ్వానంగా ఉన్నాయని తెలిపారు నేను ఎక్కడో బయట ప్రాంతం నుంచి వచ్చానని ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గూడూరులో పుట్టి పెరిగి ఎమ్మెల్యేగా ఉండి సమస్యలు ఎందుకు పరిష్కరించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు అన్ని ప్రాంతాలు వేగవంతంగా అభివృద్ధి చెందేందుకే మూడు రాజధానుల నిర్ణయం జగన్మోహన్ రెడ్డి తీసుకున్నారని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని ప్రజలందరూ మరలా ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ దేవసేనమ్మ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తున్నారని గత టిడిపి ప్రభుత్వంలో ఎన్నికలు వస్తున్నాయని పసుపు కుంకుమ పథకం అమలు చేశారని గుర్తు చేశారు పాదయాత్రలో ప్రజలు ఇబ్బందులు తెలుసుకున్న జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని సైకోపావలి సైకిల్ రావాలి అంటూ టిడిపి నాయకులు హేళనగా మాట్లాడడం మానుకోవాలని వైసిపి పార్టీపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి టిడిపి నాయకులు సైకోలుగా మారిపోయారని అన్నారు ఈ సమావేశంలో నాయకులు యారం మంజుల ,తాళ్లూరు శ్రీనివాసులు ,కృష్ణారెడ్డి ,పరంధామ రెడ్డి ,శ్రీనివాసులు రెడ్డి ,వినిష్,తదితరులు పాల్గొన్నారు .

## 46 రోజుల తర్వాత స్వస్థలం చేరిన సగినాల జ్యోతి భౌతిక కాయం

**కడప**

ఎట్టకేలకు కువైట్ నుండి 46 రోజుల తరువాత స్వస్థలం అయిన చింతరాజుపల్లి, హరిజనవాడ, ఒంటిమిట్ట మండలం కి చేరిన సగినాల జ్యోతి భౌతికకాయం చేరినదనిఏపీ ఎన్ ఆర్ టి ఎస్ డైరెక్టర్ ఇలియాస్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం సగినాల జ్యోతి 3 సంవత్సరాల క్రితం జీవనోపాధి కొరకు కువైట్ లో ఇంటి పని ( హౌస్ మెయిడ్ ) కొరకు వెళ్ళింది. కువైటీ ఇంట్లో పనులు ఎక్కువ ఉండడం వలన ఇంటి నుండి పారిపోయి బయట పనులు చేసుకుంటూ ఉండగా, గత 6 నెలల క్రితం అనారోగ్యం భారిన పడటంతో ఆమెకు తెలిసిన వారి సహాయంతో వారి రూములోనే ఉంటూ జనవరి 3తేదీన మరణించింది. సగినాల జ్యోతి బంధువులు జ్యోతి భౌతికకాయాన్ని స్వస్థలం తెప్పించాలని వైయస్సార్ జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ని అభ్యర్థించగా, వెంటనే ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ సొసైటీ అధ్యక్షులు వెంకట్ ఎస్ మేడపాటి కి తెలియచేశారు.తద్వారా కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి కి ,కువైట్ ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ రీజినల్ కో ఆర్డినేటర్ నాయని మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారు జ్యోతి భౌతికకాయం ఇండియాకు పంపేందుకు రాయ భార కార్యాలయ అధికారులతో చర్చించగా వారు చెప్పిన వివరాల ప్రకారం, సగినాల జ్యోతి కువైట్ కి వచ్చిన మొదట్లో అక్కడి అకామా చేయించే క్రమంలో కువైట్ ఇమిగ్రేషన్ వారు పొరపాటున జ్యోతి శ్రీలంక దేశస్తురాలుగా నమోదు చేయడం వలన, జ్యోతి భౌతికకాయాన్ని ఇండియాకు పంపుటకు కష్టతరం అని చెప్పగా, భౌతికకాయాన్ని ఇండియాకు పంపుటకు అవసరమైనటువంటి పేపర్ వర్కును కువైట్ రీజినల్ కో ఆర్డినేటర్ జాఫర్ అలీ కువైట్ ఇమిగ్రేషన్ పోలీస్ అధికారులతో సంప్రదించి ఆమె భారతీయ దేశస్థురాలు అని ఇమిగ్రేషన్ అధికారుల ద్వారా పూర్తి చేశారు. అనంతరం భౌతికకాయాన్ని ఇండియాకు పంపుటకు అయ్యే ఖర్చులను వారి కుటంబీకులు పెట్టుకునే స్తోమత లేనందున రాయ భార కార్యాలయం వారు తగు ఏర్పాట్లు చేసి త్వరతగతిన భౌతికకాయాన్ని ఇండియాకు పంపాలసిందిగా ఏపీఎన్ఆర్టీఎస్ అధ్యక్షులు వెంకట్ ఎస్ మేడపాటి ఇమెయిల్ చేయడం జరిగింది. తద్వారా జ్యోతి యొక్క భౌతికకాయం 17 తేదీన శు క్రవారం చెన్నై విమానాశ్రయం చేరుకోగా, అక్కడి నుంచి వారి స్వస్థలం అయినటువంటి చింతరాజుపల్లికి ఏపీఎన్ఆర్టీఎస్ ఉచిత అంబులెన్సు ద్వారా చేరవేయడం జరిగింది. జ్యోతి యొక్క భౌతికకాయం ఇండియాకి వచ్చే ఈ ప్రక్రియలో కువైట్ రీజినల్ కో ఆర్డినేటర్ గోవిందు రాజు భారత రాయబార కార్యాలయం అధికారులతో సమన్వాయం చేశారు.ఈ సందర్భముగా ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ చైర్మన్ వెంకట్ మేడపాటి మాట్లాడుతూ కష్టమైన పనిని పూర్తి చేసి బంధువులకు జ్యోతి ఆఖరి చూపు చుసేటట్లు పని చేసిన బాలిరెడ్డి కి, మహేశ్వర్ రెడ్డి కి, జాఫర్ అలీ కి, గోవిందు రాజు కి భారత రాయబార కార్యాలయం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అనంతరంసగినాల జ్యోతి గారి బంధువులు మాట్లాడుతూ జ్యోతి ఆఖరి చూపు చుస్తామనే ఆశను వదిలేశామని కువైట్ నుండి కొందరు టెలిఫోన్ చేసి జ్యోతి భౌతికాయాన్ని శ్రీలంక పంపించేసి ఖననం కూడా చేశారని చెప్పడం జరిగిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన ఏపీ ఎన్ఆర్టిఎస్ వారి ద్వారా మేము జ్యోతి ఆఖరి చూపు చూడగలిగామని చెప్పారు.ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ సంస్థ స్థాపించి విదేశాలలో ఉన్న తెలుగు వారిని ఆదుకుంటున్న ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి కి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమనాథ్ రెడ్డి కి, ఏ పీ ఎన్ ఆర్ టి ఎస్ చైర్మన్ వెంకట్ కి డైరెక్టర్ ఇలియాస్ కి, కువైట్ కన్వీనర్ బాలిరెడ్డి కి,రీజినల్ కో ఆర్డినేటర్స్ మహేశ్వర్ రెడ్డి, జాఫర్ అలీ, గోవిందు రాజు కి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.చెన్నై విమానాశ్రయం నుండి స్వస్థలం వరకు ఉచిత అంబులెన్స్ కూడా కల్పించినందుకు ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటుకు ప్రజలు సహకరించాలి

**మంథని**

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలంటే తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రావాలని అందుకే డబుల్ ఇంజన్ సర్కారును ఏర్పాటు చేసి ఇటు తెలంగాణలో అటు కేంద్రంలో మళ్లీ బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని బిజెపి పెద్దపెల్లి జిల్లా ఇన్చార్జి రావుల రామనాథ్ ప్రజలను కోరారు. మంథని మున్సిపల్ పరిధిలోని బోయన్ పేట శక్తి కేంద్రంలో జరిగిన ప్రజాగోష బీజేపీ భరోసా కార్నల్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పెద్దపెల్లి జిల్లా ఇన్చార్జి రావుల రామనాథ్ హాజరై మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందిగా ఉన్న తెలంగాణ ప్రజలను విముక్తులను చేయటానికే ప్రజాగోష బిజెపి భరోసా పేరుతో ప్రజలకు విశ్వాసాన్ని నింపటానికి బిజెపి అండగా ఉందని చెప్పడానికే ఈ సభలు నిర్వహించడం జరుగు తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 11 శక్తి కేంద్రాలలో సభలు నిర్వహించడం దాంట్లో భాగంగా మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో 100 సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మాట తప్పి తానే ముఖ్యమంత్రి కావడం దళితులకు మూడెకరాల భూమి దళిత బంధు ఇస్తానని దళితులను మోసం చేయడం, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని అవి ఇవ్వకుండా మళ్ళీ ఇప్పుడు పోడు భూముల సమస్యను, జనాభాలో సగభాగమైన బీసీలకు పూర్తిగా అన్యాయం చేయడం ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ ఉచిత విద్య ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు ప్రతి ఇంటింటికి తాగునీరు ఇస్తానని, నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇస్తానని ఆశ చూపించి ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ కు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణకు నిధులు పంపిస్తే వాటిని పక్కదారి పట్టిస్తూ ప్రజలకు అందకుండా అడ్డుకోవడం జరుగుతున్నదన్నారు. ప్రతి పల్లెలో సిసి రోడ్డు మురికి కాలువలు వీధి దీపాలు రైతు వేదికలు పల్లె ప్రకృతి వనాలు వైకుంఠధామాలు పాఠశాలల్లో ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల నిర్మాణం నీటి ట్యాంకులు బడి గుడి ఇలా అన్ని కేంద్రం పంపిన నిధులతోనే అభివృద్ధి చెందుతు న్నాయన్నారు. సొంత టిఆర్ఎస్ పార్టీ సర్పంచులే బిల్లులు రాక ఆత్మహత్యలకు పాల్పడటం ఈ ప్రభుత్వ అసమర్థ విధానాన్ని బయట పెట్టడం జరుగుతున్నద న్నారు. మంథని నియోజకవర్గంలో 20 ఏళ్ల నుంచి శ్రీధర్ బాబు పుట్టమధులు ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో వెనుకబడగొట్టడం ప్రజలకు అభివృద్ధి పొలాలు అందకుండా నిర్లక్ష్య వహించడం పూర్తిగా అన్యాయం చేయడం జరుగుతున్నదన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ పొదిలో మల్లికార్జున్, పట్టణ అధ్యక్షుడు సదాశివ్, ప్రధాన కార్యదర్శి సంతోష్, శక్తి కేంద్రం ఇన్చార్జిలు లక్ష్మణ్, శ్రీరామోజు లక్ష్మణ్, సీనియర్ నాయకులు మహవాది రామన్న వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి భారీ బందోబస్తు ఏర్పాటు

**సిద్ధవటం,**

కడప జిల్లా సిద్దవటం మండల పరిధిలోని వంతాటి పల్లి గ్రామపంచాయతీలో వెలిసిన శ్రీ నిత్య పూజయ్య స్వామి ఆలయం మహాశివరాత్రి ఉత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాలు 17వ తేదీ నుండి మొదలై 19వ తేదీ వరకు నని పంచలింగాల నుండి నిత్య పూజ స్వామి ఆలయం వరకు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా సీఐ పురుషోత్తం రాజు సిద్ధవటం ఎస్సై తులసినాగప్రసాద్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులు కూడా పోలీస్ వారిని సహకరించి ట్రాఫిక్ జామ్ కాకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. భక్తులు దర్శన సమయంలో తోపులాటలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ దర్శనం చేసుకునేలా సహకరించాలన్నారు .మహాశివరాత్రి ఉత్సవాలకు 216 మంది సిబ్బందిని బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

## ముస్తాబయిన శైవక్షేత్రాలు

**పెనుమంట్ర**

ప్రసిద్ధి శైవ క్షేత్రాలు శివరాత్రికి ముస్తాబవుతున్నాయి..పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం నత్తా రామేశ్వరం గ్రామంలో వేంచేసియున్న ప్రసిద్ధి త్రిలింగ క్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన రామేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రామేశ్వర స్వామి వారికి కల్యాణ మహోత్సవలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు ఆలయ అర్చకులు. నత్తా రామేశ్వర స్వామి వారిని మహాశివరాత్రి శని త్రయోదశి ఒకే రోజు రావడంతో వివిధ ప్రాంతాలనుండి భక్తులు భారీగా తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారని ఆలయ అధికారులు తెలిపారు ...ఇప్పటికే అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షించి వచ్చే భక్తలకు క్యూలైన్లు, స్పెషల్ దర్శనం, రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.అలాగే చిన్నపిల్లలకు పాలు, రక్షిత మంచినీరు,మజ్జిగ, పులిహోర,మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలు ,మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని కోవిడ్ నిబంధనలు పాటిస్తూ భక్తులు స్వామి వారిని దర్శించుకోవాలని ఆలయ అధికారులు తెలిజేశారు....

## సోము పై ఆరోపణలు అసత్యం

**విశాఖపట్నం**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుపై భూకబ్జా ఆరోపణలు చేయడం బాధాకరమని బిజెపి ఎమ్మెల్సీ మాధవ్ అన్నారు. సో ము వీర్రాజు పై చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామని అన్నారు. కన్నా లక్ష్మీనారాయ ణ రాజీనామా దురదృష్టమని అన్నా రు. ఎంతో మంది మాజీ సీఎంలు, ము ఖ్య నాయకులు పార్టీని వీడి వెళ్ళి పో యారని,కన్నా వెళ్లినా పార్టీకి ఎటువం టి నష్టం లేదని అన్నారు. కన్నా వ్యాఖ్య లు ఆయన వ్యక్తిగతమైనవిగా భావిస్తు న్నామని అన్నారు. పార్టీలో అందరం కలిసేని నిర్ణయాలు తీసుకుంటారని,అధ్యక్షుడు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోలేరని స్పష్టం చేశారు.వేరే పార్టీలో మంచి రాజకీయ భవిష్యత్ కోసం పార్టీని వీడి వెళ్లిపోతున్నారని,పార్టీని వీడి వెళ్ళే సమయంలో విమర్శలు చేయడం సహజమేనని చెప్పుకొచ్చారు.

## కోడిపందెల గుట్టు రట్టు

**తాడేపల్లిగూడెం**

పశ్చిమగోదావరి జిల్లాలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరంపై పోలీసులు దాడి చేశారు.పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.కోడిపందాలు నిర్వహించేవారిలో రాజకీయ నేతలున్నట్లు సమాచారం.అనంతరం పలువురిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారని తెలుస్తోంది.

## డివైడర్ ఢీకొని వ్యక్తి మృతి

**విజయవాడ**

క్రిష్ణా జిల్లా డివైడర్ ని ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి ఘటన స్థలంలోనే మరణించిన సంఘటన కృష్ణాజిల్లాలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.పామర్రు నియోజకవర్గం పరిధిలోని పామర్రు కురుమద్దాలి హైవె ఫ్లైఓవర్ పై ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ ని ఢీకొంది. ఘటనలో ఒకరు మృతి మరణించగా మరొకరి పరిస్థితి విషమంగా ఉండగా ఇంకొక వ్యక్తికి తీవ్ర గాయాలు గాయాలు కావటంతో విజయవాడ ఆస్పత్రికి తరలించారు. త్రిబుల్ రైడింగ్ చేస్తుండగా ప్రమాదం సంభవించినట్లు స్థానికులు చెబుతున్నారు. వీరందరు తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన వ్యక్తులుగా సమాచారం. రొయ్యూరు నుంచి మొవ్వ వెళుతుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**నిజామాబాద్**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో జరిగింది. ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మల్లారం గ్రామానికి చెందిన జబ్బర్, దినేష్, సాయిగొండా అనే ముగ్గురు వ్యక్తులు అర్టీసీ బస్సును ఓవర్ టెక్ చేసే క్రమంలో పోతంగల్ నుండి కోటగిరి వైపుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొన్నారు.కరమ్ ఇండస్ట్రీ వద్ద కోటగిరి నుంచి పోతంగల్ వైపుగా వెళుతున్న బోధన్ డిపో ఆర్టీసీ బస్సు కిందకు బైక్ దూసుకెళ్లడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురిలో ఇద్దరు స్పాట్ లోనే మృతి చెందారు. ఒకరికికి తీవ్ర గాయాలయ్యాయి.

## పేపర్ మిల్లులో అగ్ని ప్రమాదం

**శ్రీకాకుళం**

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం మడపాం వద్దనున్న వంశధార పేపర్‌మిల్లులో రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. రాత్రి 8 గంటల సమయంలో ఘటన జరిగింది. వెంటనే భద్రతా అధికారి ఆర్.శ్రీనివాసరావు అగ్నిమాపక కేంద్రాలకు సమాచారం అందించారు. జిల్లా అగ్నిమాపక అధికారి బి.వీరభద్రరావు ఆధ్వర్యంలో సిబ్బంది రెండు అగ్నిమాపక శకటాలతో యుద్ధప్రాతిపదికన అక్కడికి చేరుకొని రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. పరిశ్రమలోని పేపర్‌రోల్స్, యంత్రాలు, విద్యుత్తు తీగలు కాలిపోయాయి. రూ.లక్షల్లో నష్టం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# ఒక ఉపాధ్యాయుడు 18 పీరియడ్లు

**హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఎంత చేస్తున్నా.. సర్కారు బడుల స్థితిగతులు మారడంలేదు. ఉపాధ్యాయుల కొరతతో అల్లాడుతున్నాయి. రాష్ట్రంలో 21 శాతం ప్రభుత్వ పాఠశాలలు ఏకోపాధ్యాయుడితో నడుస్తున్నాయంటేనే పరిస్థితి ఎలా ఉందో అంచనా వేయవచ్చు. వాటిలో 95 శాతం ప్రాథమిక పాఠశాలలే. రాష్ట్రంలో సాధారణ ప్రభుత్వ పాఠశాలలు, ఇతర సంక్షేమశాఖల పరిధిలోని గురుకులాలు, కేంద్ర ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు కలిపి 30,723 ఉండగా వాటిలో 6,392 చోట్ల ఒక్కరే ఉపాధ్యాయుడు పనిచేస్తున్నారు. అది 20.82 శాతంతో సమానం.దేశవ్యాప్తంగా ఏకోపాధ్యాయ పాఠశాలలు పెరుగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాల ద్వారా స్పష్టమవుతోంది. 2017లో సింగిల్ టీచర్ స్కూల్స్ సంఖ్య 92 వేలు ఉండగా, 2021-22 విద్యా సంవత్సరం నాటికి 1.17 లక్షలకు చేరాయి. అంటే నాలుగేళ్లలో దాదాపు 25 వేలు పెరిగాయన్నమాట. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు 11.04 లక్షలున్నాయి. వాటిలో 1,17,285 పాఠశాలల్లో ఏకోపాధ్యాయుడే చదువు చెప్పేది. అంటే అది 10.61 శాతంతో సమానం. రాష్ట్రంలో 20.82 శాతమంటే జాతీయ సగటుతో పోల్చుకుంటే దాదాపు రెట్టింపున్నట్లు స్పష్టమవుతోంది. అత్యధిక ఏకోపాధ్యాయ పాఠశాలలున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఏడో స్థానంలో నిలిచింది. 2017లో దేశంలో మొత్తం 92,275 సింగిల్ టీచర్ బడులుండగా.. అందులో తెలంగాణలో 4578 ఉన్నాయి.నాలుగేళ్లలో దేశంలోనే కాదు... రాష్ట్రంలోనూ ఏకోపాధ్యాయ పాఠశాలలు పెరుగుతున్నట్లు స్పష్టమవుతోంది. రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా ఒక్క ఉపాధ్యాయుడితో పనిచేసే బడులున్నాయి. అవి పాఠశాల విద్యాశాఖ పరిధిలోనివే కాదు...గిరిజన సంక్షేమశాఖ కింద పనిచేస్తున్నవీ ఉన్నాయి అని పాఠశాల విద్యాశాఖ అధికారి ఒకరు తెలిపారు. రాష్ట్రంలో ఒక్క విద్యార్థి కూడా లేని బడులు 1200 వరకు ఉన్నాయి. వాటికీ ఒక ఉపాధ్యాయుడిని కేటాస్తున్నారు. తర్వాత ఇతర పాఠశాలలకు తాత్కాలిక డిప్యుటేషన్‌పై సర్దుబాటు చేస్తున్నారు. అందులో ఏకోపాధ్యాయ పాఠశాలలు ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తోందని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. తాజా ఉపాధ్యాయ బదిలీల్లో సున్నా పాఠశాలలకు టీచర్లను ఇవ్వరాదని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే ఇక అవి మూతబడినట్లే లెక్క.ప్రతి ఆవాస ప్రాంతంలో పాఠశాల ఉండాలన్న లక్ష్యంగా వాటిని ఏర్పాటుచేశారు. విద్యా హక్కు చట్టం 2009 ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు 20 మంది విద్యార్థుల వరకు ఉంటే ఒక ఉపాధ్యాయుడినే నియమిస్తున్నారు. మరోవైపు ప్రైవేట్ స్కూళ్లు పల్లెలకు సైతం వాహనాలను సమకూర్చి తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయి. ప్రతి తరగతికీ టీచర్‌ను నియమిస్తున్నాయి. ఫలితంగా సర్కారు బడుల్లో పిల్లల సంఖ్య తగ్గిపోతోంది. కరోనా కారణంగా సుమారు 2.80 లక్షల మంది గత ఏడాది ప్రైవేట్ నుంచి ప్రభుత్వ బడుల్లో చేరినా వారిలో మళ్లీ 1.80 లక్షల మంది తిరిగి వెళ్లారు. సకాలంలో పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు ఇవ్వకపోవడం, ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండటం తదితర కారణాలే ఇందుకు నేపథ్యం. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా కనీసం ఇద్దరు టీచర్లను నియమించాలన్న డిమాండ్ ఉపాధ్యాయ వర్గాల నుంచి పెరుగుతోంది. లేనిపక్షంలో తొలిమెట్టు లాంటి కార్యక్రమాలు ఎన్ని చేసినా ప్రమాణాలు పెంచలేమని ఎస్‌జీటీ ఉపాధ్యాయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ఒక ఉపాధ్యాయుడు అయిదు తరగతులకు రోజుకు 18 పీరియడ్లు ఎలా బోధిస్తారని ప్రశ్నిస్తున్నారు. వెంటనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.తెలంగాణలో త్వరలో మరో భారీ ఉద్యోగ ప్రకటన వెలువడనుంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతోంది. దరఖాస్తుల స్వీకరణ, సీనియారిటీ లిస్టు తదితర ప్రక్రియ నడుస్తోంది. 317 జీవో ద్వారా బదిలీ అయిన టీచర్లకు కూడా సాధారణ బదిలీల్లో అవకాశమివ్వాలని ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు ఇవ్వడంతో వారి నుంచి కూడా ఫిబ్రవరి 14 వరకు దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తున్నారు. ఈ మొత్తం బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ మార్చి వరకు కొనసాగనుంది.

# కొనసీమలో సామూహిక అత్యాచారం

**అమలాపురం :**

ఆడ పిల్లలపై అఘాయిత్యాలు కొనసాగుతూనే ఉన్నాయి.. చిన్నా, పెద్దా తేడాలేకుండా తమ పశువాంఛ తీర్చుకుంటున్నారు కామాంధులు.. ఇక, కొన్ని ఘటనల్లో శీలానికి కుల పెద్దలు, గ్రామ పెద్దలు వెలకట్టిన సందర్భాలు లేకపోలేదు.. తాజాగా,అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో జరిగిన దారుణమైన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది బాలికపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు.. ఐదుగురు యువకులు.. ఆ తర్వాత ఈ విషయం బయటకు పొక్కకుండా ప్రయత్నాలు చేశారు.. బాధితురాలి కుటుంబానికి డబ్బులు ఇచ్చి తప్పి కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు.. కానీ, మనసు అంగీకరించక బాధితురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. ఈ ఘటన బయటపడింది.పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కాట్రేనికోన మండలం చిర్రయానాం గ్రామంలో మైనరు బాలికపై ఈ నెల 6వ తేదీన సామూహిక అత్యాచారం జరిగింది.. మాయమాటలు చెప్పి బాలికను తీసుకెళ్లిన యువకులు.. ఆ చిన్నారిపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు.. ఒకరితర్వాత ఒకరు ఇలా ఐదుగురు యువకులు కలిసి ఆ బాలికపై పడి తమ పశువాంఛ తీర్చుకున్నట్టు తెలుస్తోంది.. ఇక, ఈ విషయం బైటకు రాకుండా కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు అధికార పార్టీ నాయకులు.. బాధితురాలు కుటుంబానికి డబ్బులు ఇచ్చి తప్పు కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు.. కానీ, బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.. ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.. మరోవైపు.. అమలాపురం డీఎస్పీ మాదవరెడ్డి, ముమ్మిడివరం సీఐ జానకీరామ్ గ్రామానికి వెళ్లి దర్యాప్తు చేపట్టారు. అయితే, బాలిక శీలానికి వెలకట్టి ఈ ఘటన వెలుగు చూడకుండా ప్రయత్నం చేయడంపై స్థానికులు మండిపడుతున్నారు.

# ఆ గుడిలో ఏటా పెరుగుతున్న శివలింగం

## శివాలయంలో జోల పట్టి వేడుకుంటే ఎంతటి కష్టమైనా ఇట్టే మాయం

**షాద్‌నగర్**

మహాశివరాత్రిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ఉన్న శైవ క్షేత్రాలు క్షేత్రాలు, శివాలయాలు శివన్నామస్మరణతో మార్మోగిపోతున్నాయి.ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ సమీపంలోని రాయికల్ గ్రామంలోని శివాలయంలో ఉన్న లింగాన్ని త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరాముడు ప్రతిష్ఠించినట్టుగా మాణిక్య ప్రభు చరిత్రలో పేర్కొన్నారు. అందుకు గుర్తుగా శివలింగంపై రామబాణం గుర్తు ఉంటుంది. పంచముఖగుట్టపై వెలిసిన రామలింగేశ్వరుడిని స్వయంగా శ్రీ రామచంద్రుడే ప్రతిష్ఠించాడంతో ఈ ఆలయానికి ఎంతో విశిష్టత నెలకొంది. ఉత్తర రామేశ్వరంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయానికి ఘన చరిత్ర ఉంది. ఈ ఆలయంలోని శివలింగాన్ని సాక్షాత్తులంకాధిపతి రావణాసురని సంహరించి సీతాసమేతంగా అయోధ్యకు తిరిగి వెళ్తూ దండకారణ్య ప్రాంతమైన రామేశ్వరంలోని బదిరీ వృక్షం కింద శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజ చేసారని భక్తుల విశ్వాసం.

### శ్రీరాముడు ప్రతిష్ఠించిన శివలింగం


ప్రకృతి వైపరీత్యాల వల్ల శ్రీరాముడు ప్రతిష్ఠించిన శివలింగం అనేక వందల ఏళ్లు భూగర్భంలోనే ఉండిపోయినట్టు చరిత్ర చెబుతుంది. రామేశ్వరం గుట్టల మధ్య మాణిక్య ప్రభువు శిష్యుడైన నరసింహారాయులు తపస్సు చేస్తుండుగా ఆయన కలలో రామలింగేశ్వరుడు దర్శన మిచ్చాడు. బదిరీ వృక్షం కింద శివలింగం ఉందనీ, దాన్ని బయటకు తీసి పూజలు నిర్వహించాలని ఆజ్ఞాపించి అంతర్ధానమయ్యాడు. దీంతో ఆయన శివలింగాన్ని వెలికి తీసి ఆలయాన్ని నిర్మించి పూజలు నిర్వహించాడు. అనంతరం నరసింహారాయల శిష్యుడు అప్పకొండ భట్టు దత్తాత్రేయ స్వామి ఆలయం, కోనేరును నిర్మించి రామలింగేశ్వర దేవాలయ అభివృద్ధికి కృషి చేసినట్టు చెబుతారు. ఆలయంలోని శివలింగం ప్రతి ఏటా పెరుగుతుందని భక్తుల విశ్వాసం. దానికి నిదర్శనంగా శివలింగం చుట్టూ పగుళ్లు ఏర్పడుతున్నాయి.

### ఉత్తర రామేశ్వరంగా ప్రసిద్ధి

మహాశివరాత్రి పర్వదినం నాడు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు ఈ ఆలయానికి తరలివస్తారు. శివరాత్రి పూజలు నిర్వహించి ఉపవాస దీక్షలను ఇక్కడే విరమిస్తారు. ఈ ఆలయం షాద్‌నగర్ ఎన్‌హెచ్ 44 నుంచి రాయకల్ గ్రామం 6 కిలోమీటర్ల దూరం ఉంటుంది. రాయకల్ గ్రామం నుంచి పంచముఖ గుట్ట రామేశ్వరానికి 4 కిలోమీటర్లు ప్రయాణించాలి. షాద్ నగర్ నుంచి నేరుగా బస్సు సౌకర్యం కూడా ఉంది. ఈ ఆలయంలో జోలెపట్టి వేడుకుంటే ఎంతటి కష్టాలైనా తొలగిపోతాయి! అదేవిధంగా రామేశ్వరంలో రాజకీయ నాయకులు ఎమ్మెల్యే ఎన్నికల నామినేషన్ సమయంలో తమ పత్రాలు ఇక్కడ ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించడం అనవాయితీ. నూతన వాహనాలు కొన్నవారు కూడా ఇక్కడ ప్రత్యేక పూజలు చేయించుకుంటారు. అమావాస్య, పౌర్ణమి రోజులలో ఇక్కడ ప్రత్యేక భజన కార్యక్రమాలు ఉంటాయి.

### ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం రామేశ్వర బ్రహ్మోత్సవాలు ఈనెల 14 నుండి ప్రారంభం అయ్యాయి. 14వ తేదీన గణపతి పూజ, రుద్ర హోమం, అంకురార్పణ, ధ్వజారోహణం కార్యక్రమం నుండి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. బుధవారం పార్వతి పరమేశ్వరుల కల్యాణోత్సవం



జరుగుతుంది. గురువారం ఏకాదశి, రుద్రాభిషేకం, నంది సేవ, అగ్నిగుండాల కార్యక్రమం ఉంటుంది. శుక్రవారం ద్వాదశి రుద్రాభిషేకం, శనివారం త్రయోదశి, మహాశివరాత్రి పర్వదినం కార్యక్రమాలు ఉంటాయి. ఆదివారం చతుర్దశి, రుద్ర హోమం, పూర్ణాహుతి కార్యక్రమం ఉంటుంది. సోమవారం అమావాస్య రాత్రి 9 గంటలకు పార్వతీ పరమేశ్వరుల రథోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. బుధవారం 22వ తేదీన విదియ శివ తీర్థంతో జాతర ముగుస్తుందని ఆలయ అధికారులు తెలిపారు .

### భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు

భక్తులకు మహాశివరాత్రి సందర్భంగా స్పర్శ దర్శనం మాత్రమే ఉంటుందనీ, అభిషేకాలు ఉండవని తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడుతాయి. స్వామివారి కల్యాణము చేయించుకునేవారు భక్తులు 516 రూపాయలను చెల్లించి స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చుని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చైర్మన్ ప్రభాకర్ రావు, వంశపారపర్య అర్చకులు ప్రహ్లాదాచార్యులు, కార్యనిర్వహణాధికారి రామశర్మ తెలిపారు. ఇదిలా ఉండగా షాద్ నగర్ ఆర్టీసీ బస్ స్టేషన్ నుండి శివరాత్రి రోజు పెద్ద ఎత్తున భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సౌకర్యాలు ఉన్నాయి.

# కన్నా వ్యాఖ్యలపై స్పందించను

**విజయవాడ :**

బీజేపీకి ఆ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ రాజీనామా చేయడం సంచలనంగా మారింది.. రాజీనామా చేసే సమయంలో.. అధ్యక్షుడు సోము వీర్రాజు, ఎంపీ జీవీఎల్‌ను టార్గెట్ చేసిన కన్నా.. బీజేపీని పార్టీలాగా కాకుండా.. ఏదో వ్యక్తిగత సంస్థలాగా నడుపుతున్నారు.. పార్టీలో చర్చించకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించిన విషయం విదితమే.. అయితే, కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యలపై స్పందించడానికి నిరాకరించారు ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు.. బాపట్ల జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కన్నా లక్ష్మీనారాయణ నాపై చాలా కాలం నుండి ఆరోపణలు చేస్తున్నారు.. కన్నా వ్యాఖ్యలపై అప్పుడు స్పందించలేదు.. ఇప్పుడు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. అయితే, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీ, జనసేన ప్రభుత్వ స్థాపన జరగాలని అన్నారు.. ఇక, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిందన్న సోము వీర్రాజు.. ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలకు 60 శాతం నిధులను కేంద్రమే అందిస్తుందని మరోసారి చెప్పుకొచ్చారు..మరోవైపు.. విజయవాడ ఇంద్ర కీలాద్రిపై జరిగిన వారాహి పూజా సమయంలో బీజేపీతో కలిసి ఉన్నామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన ప్రకటనను గుర్తుచేశారు సోము వీర్రాజు. కాగా, జనసేనతో తప్ప.. రాష్ట్రంలో మరో పార్టీతో పొత్తు ఉండబోదని.. కుటుంబ పార్టీలకు, కుటుంబ పాలనకు తాము వ్యతిరేకమని గతంలోనూ స్పష్టం చేశారు సోమువీర్రాజు.. అయితే, ఇప్పుడు కన్నా లక్ష్మీనారాయణ ఎపిసోడ్ హాట్ టాపిక్‌గా మారిపోయింది.. గురువారం రోజు.. ఆయన బీజేపీకి రాజీనామా చేస్తూ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు లెటర్ పంపగా.. ఆయన బాటలో మరికొందరు నేతలు ఇప్పుడు రాజీనామాలు చేస్తున్నారు. కాగా, బీజేపీకి రాజీనామా చేసిన కన్నా లక్ష్మీనారాయణ.. తన అనుచరులతో కలిసి త్వరలోనే టీడీపీలో చేరతారనే ప్రచారం సాగుతోంది.. దీనికి సంబంధించి ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యిందంటున్నారు.

# ట్విట్టర్ ఆఫీసులకు తాళం

## వర్క్ ఫ్రమ్ హోమ్ ఆప్షన్

**ముంబై :**



ఇండియాలోని ట్విటర్ ఆఫీస్‌లకు తాళం వేసేయమని ఆర్డర్ పాస్ చేశారు ఎలన్ మస్క్. భారత్‌లోని మూడు కార్యాలయాల్లో రెండింటిన మూసేశారు. ఇక్కడి ఉద్యోగులంతా ఇంటి నుంచి పని చేసుకోవచ్చు అని ప్రకటించారు. ఆఫీస్‌లు అంటే బోలెడంత ఖర్చు. మెయింటేనెన్స్ తప్పనిసరిగా ఉండాలి. అసలే రెవెన్యూ లేక ఇబ్బందులు పడుతున్న ట్విటర్‌కు...ఇది అదనపు భారంగా మారింది. అందుకే ఆఫీస్‌లు తీసేసి ఉద్యోగులకు డబ్ల్యూఎఫ్‌హెచ్ ఆప్షన్ ఇచ్చేశారు మస్క్. భారత్‌లో ట్విటర్‌కు 200 మంది ఉద్యోగులుండేవాళ్లు. వారిలో 90% మందిని ఇప్పటికే తొలగించారు. ఇక మిగిలింది తక్కువే. వాళ్ల కోసం అంత పెద్ద ఆఫీస్‌లు ఎందుకని భావించారు మస్క్. అందుకే న్యూఢిల్లీ, ముంబయిల్లోని ఆఫీస్‌లకు తాళం వేశారు. బెంగళూరులోని ఆఫీస్ మాత్రం తెరిచే ఉంచారు. నిజానికి ఇండియాలోనే కాదు. ప్రపంచంలో చాలా చోట్ల ట్విటర్ ఆఫీస్‌లను మూసేశారు. ఈ ఏడాది పూర్తయ్యేలోగా ట్విటర్‌కు ఆర్థిక కష్టాలు తీరిపోవాలని చాలా పట్టుదలతో ఉన్నారు ఎలన్ మస్క్. అయితే...మెటా సహా గూగుల్ లాంటి బడా కంపెనీలు వీలైనంత ఎక్కువగా ఇండియాలో మార్కెటింగ్ చేసుకోవాలని చూస్తుంటే...మస్క్ మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతానికి మార్కెట్ కన్నా ఖర్చులు తగ్గించుకోవడం మంచిదని భావిస్తున్నారు. ట్విటర్‌కు భారత్‌లో చాలా మంది యూజర్‌లు ఉన్నారు. సినీ, రాజకీయ ప్రముఖులకూ ఇందులో అకౌంట్‌లు ఉన్నాయి. మస్క్ వచ్చిన తరవాత మార్పులు చేర్పులు చేయడం వాళ్లను కాస్త ఇబ్బంది పెడుతున్నట్టు కనిపిస్తోంది. ట్విటర్‌ను హస్తగతం చేసుకున్నాక ఎలన్ మస్క్ రెవెన్యూ పెంచుకునే మార్గాలు వెతుక్కుంటున్నారు. అందులో భాగంగానే..బ్లూ టిక్ కోసం సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలని ప్రకటించారు. అందుకు కొంత ధర కూడా నిర్ణయించారు. అంటే...ఇకపై ట్విటర్ యూజర్స్ ఎవరైనా బ్లూ టిక్ కావాలంటే కచ్చితంగా డబ్బు చెల్లించాల్సిందే. ఇప్పటికే ఈ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన ట్విటర్..ఇప్పుడు ఇండియాలోనూ దీన్ని లాంచ్ చేసింది. ఇండియా యూజర్స్ ట్విటర్ బ్లూ ఫీచర్‌ను వినియోగించుకోవాలనుకుంటే నెలకు రూ.650 చెల్లించాలి. ఇది వెబ్ యూజర్స్‌కి. అదే మొబైల్ యూజర్స్ అయితే..రూ.900 కట్టాలి. ఇప్పటికే అమెరికా, బ్రిటన్, కెనడా, జపాన్‌లో ఈ సర్వీస్ మొదలైంది. అక్కడి వెబ్ యూజర్స్ నెలకు 8 డాలర్లు చెల్లిస్తేనే బ్లూ టిక్ ఉంటుంది. అదే ఏడాదికైతే 84 డాలర్లు చెల్లించాలి. అదే యాండ్రాయిడ్ యూజర్స్ అయితే ట్విటర్ బ్లూ టిక్ కోసం అదనంగా 3 డాలర్లు చెల్లించాలి. అయితే...ఇందులో నుంచి కొంత వాటా గూగుల్‌కు కమీషన్ కింద ఇచ్చేస్తుంది ట్విటర్. ఇండియాలో ఏడాది పాటు సబ్‌స్క్రిప్షన్ కోసం రూ. 6,800 కట్టాలని కంపెనీ వెల్లడించింది. త్వరలో ఎలాన్ మస్క్ ట్విట్టర్‌లో గోల్డ్ టిక్‌ను మెయింటెయిన్ చేయడానికి కంపెనీల నుంచి నెలకు 1,000 డాలర్లు వసూలు చేయవచ్చని వార్తలు వస్తున్నాయి. ఈ సమాచారాన్ని కంపెనీ సోషల్ మీడియా కన్సల్టెంట్ మాట్ నవర్రా ట్వీట్ ద్వారా పంచుకున్నారు. ట్విట్టర్‌లో కంపెనీలకు గోల్డ్ టిక్ ఇస్తారని సంగతి ఇప్పటికే తెలిసిందే. ఉదాహరణకు మీకు ఏదైనా మీడియా ఛానెల్ లేదా ప్రైవేట్ కంపెనీ ఉంటే ట్విట్టర్ దానికి గోల్డ్ టిక్ అందిస్తారు.

# 5 ట్రిలియన్‌పై జోకులు వద్దు- నిర్మలాసీతారామన్

**హైదరాబాద్ :**

తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (పై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 5 ట్రిలియన్‌పై జోకులు వేయవద్దంటూ రెండు చేతులు జోడించి సీఎం కేసీఆర్‌ను వేడుకున్నారు. తెలంగాణకు 2014లో రూ.60 వేల కోట్ల అప్పు ఉండేదని, ఇప్పుడు రూ.3 లక్షల కోట్లకు పెరిగిందని నిర్మలా సీతారామన్ విమర్శించారు. తమపై విమర్శలు చేస్తున్నారని, మరి మీ సంగతేంటి? అని ఆమె ప్రశ్నించారు. మెడికల్ కాలేజీలు ఏ జిల్లాల్లో ఉన్నాయో కేసీఆర్‌కే తెలియదని ఆమె ఎద్దేవా చేశారు. కరీంనగర్, ఖమ్మంలో ఇప్పటికే మెడికల్ కాలేజీలున్నాయని, మళ్లీ ఆ జిల్లాల్లో కాలేజీలకే ప్రతిపాదనలు పెట్టారని నిర్మల ఎద్దేవా చేశారు. నెంబర్స్ చూసి విమర్శలు చేస్తే మంచిదని సూచించారు. నో డేటా గవర్నమెంట్ ఎవరిదో ఇప్పుడు అర్థమవుతుందని నిర్మల వ్యాఖ్యానించారు.కాగా 2023-24 నాటికి మన ఎకనామీ 5 ట్రిలియన్స్‌కు చేరుతుందనడం




పెద్దజోక్‌గా శాసనసభలో సీఎం కేసీఆర్ (ఐఅఖీ) అభివర్ణించారు. ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ 3.3 ట్రిలియన్ అని, మోదీ బడాయిలు పోతున్నారని, వైఫల్యాలను హుందాగా ఒప్పుకోవాలని సీఎం అన్నారు. ఎకనామీగా ఉండటం వేరని, అసలు సంగతి తలసరి ఆదాయం దగ్గర దొరుకుతుందని చెప్పారు. ప్రపంచంలో 192 దేశాలుంటే అందులో తలసరి ఆదాయ ర్యాంకింగ్‌లో ఇండియాది 139వ స్థానమని, మనకంటే పొరుగున ఉన్న శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్ ముందున్నాయని చూపుతూ విమర్శించారు. దీనిపై చర్చ జరగాలన్నారు. ప్రధానికి వ్యతిరేకంగా బీబీసీ ఒక కథనాన్ని ప్రసారం చేస్తే దాన్ని ఇండియాలో బ్యాన్ చేయాలనడం, సుప్రీంకోర్టులో కేసు వేయడం ద్వారా ప్రపంచమంతా మనగురించి ఏమనుకుంటుందో కొంచెం ఆలోచించాలన్నారు. వ్యతిరేకిస్తే జైలులో పెడతాం, బ్యాన్ చేస్తామంటారా? ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. 2024లో బీజేపీ కుప్పకూలడం ఖాయమని సీఎం జోస్యం చెప్పారు. దేశంలో అంతులేని ప్రైవేటీకరణ జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైల్వేలు, ఎయిర్‌పోర్టులతో పాటు చివరికి భారతదేశ ఆత్మలాంటి ఎల్ఐసీని ప్రైవేటుకు అప్పగిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వాలు వ్యాపారాలు చేయవని మోదీ అన్నారని, కానీ అవసరమైతే చేయాల్సిన పరిస్థితులుంటాయని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలను కేంద్రం మంజూరు చేస్తే వాటిలో ఒక్కటీ రాష్ట్రానికి రాకపోవడం అన్యాయం కాదా? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా ఎందుకు వేయాలని ప్రజలూ అడుగుతారని చెప్పారు.

## ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ 'కోనసీమ థగ్స్' ను భారీ స్థాయిలో విడుదల చేయనున్న మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ ఎల్ పి



ప్రముఖ కొరియోగ్రాఫర్ బృందా గోపాల్ దర్శకత్వంలో హ్రిదు హరూన్ ను హీరోగా పరిచయం చేస్తూ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కిన చిత్రం 'కోనసీమ థగ్స్'. సింహ, ఆర్ కె సురేష్, మునిష్ కాంత్, అనస్వర రంజన్ ఇతర ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ షిబు తమీన్స్ తనయురాలు రియా షిబు హెచ్ ఆర్ పిక్చర్స్ బ్యానర్ పై జియో స్టూడియోస్ భాగస్వామ్యంతో భారీ స్థాయిలో నిర్మించారు. టాలీవుడ్ లో అగ్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రి మూవీ మేకర్స్ ఇటీవలే మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ ఎల్ పి పేరిట పంపిణీ రంగంలోకి కూడా ప్రవేశించారు. సంక్రాంతి కి విడుదలై ఘనవిజయం సాధించిన భారీ చిత్రాలు వాల్తేర్ వీరయ్య, వీర సింహా రెడ్డి లను నిర్మించడమే కాకుండా ఒకే సమయంలో నైజాం ఏరియాలో రిలీజ్ చేసి సంచలనం సృష్టించారు మైత్రి సంస్థ వారు. ఆద్యంతం ఉత్కంఠ రేపేలా రూపొందిన కోనసీమ థగ్స్ సంబంధించి ట్రైలర్, పోస్టర్స్, అమ్మన్ సాంగ్ చూసి ఇంప్రెస్ అయ్యి తెలుగు వెర్షన్ ను మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ ఎల్ పి ద్వారా అన్ని ఏరియాల్లోనూ రిలీజ్ చేస్తున్నారు.
ట్రైలర్ తో అంచనాలు పెంచేసిన కోనసీమ థగ్స్ ఇటీవల విడుదలైన అమ్మన్ పాటతో అన్ని వర్గాల ప్రేక్షకుల్లో సినిమా పట్ల మంచి బజ్ క్రియేట్ చేసింది. ఇప్పుడు మైత్రి సంస్థ జత కలవడంతో, చిత్రం భారీ స్థాయిలో ఫిబ్రవరి 24న ప్రపంచవ్యాప్తంగా అత్యధిక థియేటర్లలో రిలీజ్ కానుంది. చిత్ర బృందం గ్రాండ్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఈ నెల 19న నిర్వహించనుంది.
నటీనటులు: హ్రిదు హరూన్, సింహ, ఆర్ కె సురేష్, మునిష్ కాంత్, అనస్వర రంజన్, శరత్ అప్పని మరియు తదితరులు

## మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రిలీజ్ చేసిన సస్పెన్స్ థ్రిల్లింగ్ ఒరిజినల్ 'పులి మేక' టీజర్



ఫిబ్రవరి 24 నుంచి జీ 5లో 'పులి మేక' స్ట్రీమింగ్ - ప్రధాన పాత్రల్లో లావణ్య త్రిపాఠి, ఆది సాయికుమార్, సిరి హన్మంత్
సాధారణంగా నేరాలు జరిగినప్పుడు ప్రజలు పోలీసులను ఆశ్రయిస్తారు. మరి వారినే ఓ హంతకుడు టార్గెట్ చేసి చంపుతుంటే పోలీసులు ఏం చేస్తారు? భయంకరమైన పనులు చేసే వ్యక్తిని మృగం అంటుంటాం. మృగంలాంటి వేషంతో ఓ వ్యక్తి అలాంటి పనులు చేస్తే దాన్నేమనాలి. అలాంటి మృగంలాంటి మనిషి సిటీలో వరుస హత్యలను చేస్తుంటాడు. అయితే అతని టార్గెట్ సాధారణ ప్రజలు మాత్రం కాదు.. ఏకంగా పోలీసులే. తమ డిపార్ట్‌మెంట్ అధికారులను ఎవరో ఓ వ్యక్తి వరుస హత్యలు చేస్తుంటే పోలీసులు ఏం చేశారు? అనే విషయాలు తెలియాలంటే జీ 5లో ఫిబ్రవరి 24న స్ట్రీమింగ్ కాబోతున్న 'పులి మేక' ఒరిజినల్ చూడాల్సిందే.
ఇండియాలోనే వన్ ఆఫ్ ది బెస్ట్ ఓటీటీల్లో ఒకటైన జీ 5 తమ ఆడియెన్స్ కోసం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ సహా ఇతర భాషల్లో అపరిమితమైన, కొత్తదైన, వైవిధ్యమైన కంటెంట్‌ను అందిస్తోంది. ఈ ఓటీటీ లైబ్రరీలో ఫిబ్రవరి 24న మరో బెస్ట్ ఒరిజినల్‌గా జాయిన్ కావటానికి సిద్ధమవుతుంది 'పులి మేక'. ఈ ఒరిజినల్ కోసం జీ 5 కోన ఫిల్మ్ కార్పొరేషన్‌తో జాయిన్ అయ్యింది. లావణ్య త్రిపాఠి, ఆది సాయి కుమార్, సిరి హన్మంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. త్వరలోనే జీ 5లో స్ట్రీమింగ్‌కి సిద్ధమవుతున్న ఈ సస్పెన్స్ థ్రిల్లింగ్ ఒరిజినల్ టీజర్‌ను శుక్రవారం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రిలీజ్ చేసి టీమ్‌కి అభినందనలు తెలిపారు.
'పులి మేక' టీజర్‌ను గమనిస్తే .. పోలీసులను మృగంలాంటి వేషధారణతో ఉన్న వ్యక్తి వరుసగా చంపేస్తుంటాడు. అసలు ఈ హత్యలను ఎవరు చేస్తున్నారనేది తెలియక డిపార్ట్మెంట్ తలలు పట్టుకుంటుంది. వెంటనే కేసుని సాల్వ్ చేయటానికి, హంతకుడిని పట్టుకోవటానికి పోలీస్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను ఏర్పాటు చేస్తుంది. దానికి హెడ్ కిరణ్ ప్రభ (లావణ్య త్రిపాఠి). అదే టీమ్‌లో ఫోరెన్సిక్ టీమ్ మెంబర్ ప్రభాకర్ శర్మ (ఆది సాయికుమార్) కనిపిస్తున్నారు. కేసుని సాల్వ్ చేయటానికి పోలీసులు కష్టపడుతుంటే మరో వైపు మీడియా, పై అధికారుల నుంచి తెలియని ఒత్తిడి వారిపై ఉంటుంది. ఈ సన్నివేశాలను చాలా ఇంట్రెస్టింగ్ వేలో టీజర్‌గా కట్ చేశారు.
అసలు ఈ హంతకుడు ఎవరు? ఎందుకలా పోలీసులను టార్గెట్ చేశాడనేది తెలియాలంటే ఫిబ్రవరి 24 వరకు ఆగాల్సిందే

## రాజమౌళి చేతుల మీదుగా శ్రీలేఖ వరల్డ్ మ్యూజిక్ టూర్ పోస్టర్ ఆవిష్కరణ



ప్రఖ్యాత మ్యూజిక్ డైరెక్టర్ ఓఓ శ్రీలేఖ, సినిమా రంగంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, 25 దేశాలలో వరల్డ్ మ్యూజిక్ టూర్ 2023 మార్చి 17 నుంచి ప్రారంభిస్తున్నారు. ఈ పోస్టర్‌ను ప్రపంచ ప్రఖ్యాత ఫిలిం డైరెక్టర్ ూూ రాజమౌళి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ, ప్రపంచంలో,5 భాషల్లో 80 సినిమాలకు సంగీతం అందించిన ఏకైక మహిళా మ్యూజిక్ డైరెక్టర్ ఎఎ శ్రీలేఖ, తన అచీవ్‌మెంట్స్ కి అభినందనలు అందించారు.
ఆస్కార్ కు వెళుతున్న రాజమౌళి అన్న చేతులమీదుగా తన వరల్డ్ మ్యూజిక్ టూర్ పోస్టర్ లాంచ్ కావడం ఎంతో ఆనందంగా ఉందని, రాజమౌళి దర్శకత్వం వహించిన మొట్టమొదటి టెలి సీరియల్ "శాంతినివాసం" కి తాను మ్యూజిక్ అందించానని, ఇప్పుడు తన టూర్ పోస్టర్ అన్న ద్వారా రిలీజ్ కావడం ఎంతో సంతోషం గా ఉందని తెలిపారు. రవి మెలోడీస్ ప్రైవేట్ లిమిటెడ్ బానర్ ద్వారా ఎనిలవబబినీతీ ఉతీనీలవబ ఖలబి. ఒబిట. సహకారంతో మిడిల్ ఈస్ట్ (ఖతార్) నుంచి మొదలై లండన్ ,అమెరికా ,ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వరకు 25 దేశాలలో 25 మంది సింగర్స్ తో కలిసి ఈ మ్యూజిక్ టూర్ జరుగుతుందని శ్రీలేఖ తెలిపారు

## రితిక సింగ్, హర్ష వర్ధన్, ఇన్‌బాక్స్ పిక్చర్స్ ప్యాన్ ఇండియా మూవీ 'ఇన్ కార్' థియేట్రికల్ ట్రైలర్ విడుదల



జాతీయ అవార్డు గెలుచుకున్న నటి, 'గురు' సినిమా ఫేమ్ రితిక సింగ్ ప్రధాన పాత్రలో రూపొందిన సర్వైవల్ క్రైమ్ థ్రిల్లర్ డ్రామా 'ఇన్ కార్'. ఇన్‌బాక్స్ పిక్చర్స్ బ్యానర్‌పై అంజుమ్ ఖురేషి, సాజిద్ ఖురేషి నిర్మిస్తున్న ఈ చిత్రానికి హర్ష వర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన ఈ చిత్రంలో సందీప్ గోయత్, మనీష్ ఝంజోలియా, జ్ఞాన్ ప్రకాష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. యదార్ధ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు.
ట్రైలర్ లో కాలేజీకి వెళ్లే అమ్మాయి కిడ్నాప్ చేసి, ఏకాంత ప్రదేశంలో ఆమెపై అత్యాచారం చేయాలని గూండాలు ప్లాన్ చేస్తారు. ఆమె వారి నుండి పారిపోవడానికి ప్రయత్నించినప్పుడు, వారు ఆమెను తీవ్రంగా గాయపరుస్తారు. ఇలాంటి పరిస్థితిలో ఆమెకు పోరాటం తప్పా మరో మార్గం లేదు.
హర్ష వర్ధన్ తన గ్రిప్పింగ్ కథనంతో ఆకట్టుకున్నాడు. ట్రైలర్ ఎంగెజింగా వుంది. రితికా సింగ్ ఎక్స్ టార్డినరీగా పెర్ఫార్మ్ చేసింది. నిజానికి అలాంటి పాత్రను అంగీకరించే దమ్ము ఉండాలి.
ఈ చిత్రానికి మిథున్ గంగోపాధ్యాయ సినిమాటోగ్రఫీ, మానిక్ దివార్ ఎడిటర్. ఈ సినిమా యాక్షన్ సన్నివేశాలను సునీల్ రోడ్రిగ్స్ పర్యవేక్షించారు. ఇన్ కార్ మార్చి 3న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో థియేట్రికల్‌గా విడుదల కానుంది.
తారాగణం: రితిక సింగ్, సందీప్ గోయత్, మనీష్ ఝంజోలియా, జ్ఞాన్ ప్రకాష్

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950